విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 30 జనవరి 2025 8 పేజీలు

వేలం ఆపండి

ఒకవైపు వక్ఫ్ బోర్డు పొలాల లీజుకు వేలం గడువు దగ్గర పడుతోంది. మరోవైపు లీజుకు ఇచ్చేందుకు వేలం వేయనున్నట్లు ప్రకటించిన భూముల్లో కొందరు దుక్కి దున్ని సాగుకు సిద్ధం చేస్తున్నారు. అసలు వక్ఫ్ భూములను లీజుకు ఇచ్చేందుకు వేలం వేస్తారా...? లేదా...? అని రైతులు గందరగోళంలో ఉన్నారు...

- వక్ఫ్ భూమల లీజు వేలంపాట నిలిపివేయాలని కీలక నేత ఆదేశం
- రెండు రోజులే గడువు ఉండటంతో తలలు పట్టుకుంటున్న అధికారులు
- మళ్లీ మొదటికొచ్చిన కృష్ణా జిల్లాలోని వక్ఫ్ భూముల లీజు వ్యవహారం
- 25 ఏళ్లుగా ఒకే వ్యక్తి చెరలో ఉన్న 43 ఎకరాలు
- పైసా లీజు సొమ్ము చెల్లించకుండా అనుభవిస్తున్న వైనం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: వక్ఫ్ భూములపై రైతులు సందిగ్ధంలో ఉన్నారు. వేలంపాట నిర్వహిస్తారా.. లేదా అని అయోమయస్థితిలో ఉన్నారు. వేలంపాట నిర్వహించే ఉద్దేశం ఉంటే పొలాల్లో దుక్కి దున్నకుండా అడ్డుకోవాలి కదా...? మరి ఎందుకు అడ్డుకోవడం లేదు.. అధికారులు ఏం చేస్తున్నారు..? అని ఈ భూములను లీజుకు తీసుకునేందుకు వేలంలో పాల్గొనాలని ఆసక్తిగా ఉన్న కొందరు ఆరా తీస్తే.. అసలు లీజుకు వేలంపాట పెట్టాలని ఆదేశించిన ముఖ్య నేతే ఇప్పుడు అడ్డం తిరిగారని తెలిసింది. అక్రమంగా వక్ఫ్ భూములను ఎవరు అనుభవిస్తున్నా వదిలే ప్రసక్తే లేదని ప్రగల్బాలు మిగతా 2 లో ...

ట్రాఫిక్ సిగ్నల్ కుటుంబ ఆనందానికి గ్రీన్ సిగ్నల్

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ట్రాఫిక్ రెడ్ సిగ్నల్ కుటుంబానికి అనందం ఇచ్చే గ్రీన్ సిగ్నల్ అని, శిరస్త్రాణం (హెల్మెట్) ధరించటం ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్ళె కీరీటం అని, చేతిలో ఉండే డ్రైవింగ్ చక్రం మీ జీవితాన్ని కాపాడే

సుదర్శన చక్రం అని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జరిగిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2025 కార్యక్రమంలో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనసభ్యులు గల్లా మాధవి, మహ్మద్ నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ కుమార్, కమిషనర్ పులి శ్రీనివాసులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ హెల్మేట్ ధరించటం వలన జుట్టు రాలిపోతుందన్న అపోహ మాత్రమే అన్నారు. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం (హెల్మేట్) ధరించటం వలన చాలా ప్రయోజ నాలు ఉన్నాయని, ప్రమాద సమయంలో సురక్షితంగా ఉండటంతో పాటు దుమ్ము దూళి నుంచి రక్షణ పొందవచ్చున్నారు. జన్యుపరమైన సమస్యలు, కెమికల్స్ వలన మాత్రమే జుట్టు రాలిపోతుందన్నారు. ఎయిర్ ఫ్లో హెల్మేట్ లు వినియోగించటం, తరుచు హెల్మేట్ లు శుభ్రం చేసుకోవటం వలన జుట్టుకు మిగతా 2 లో ...

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి రవీంద్ర

8 లో...

రాష్ట్రంలో సైబర్ క్రైమ్ పెరిగింది

ప్రజలు అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ క్రైమ్‌ను అరికట్టాలి : డీజీపీ ద్వారకా తిరుమలరావు

విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు జిల్లా: రాష్ట్రంలో పోలీసులు చేపడుతున్న చర్యలతో అన్ని రకాల క్రైమ్ తగ్గిందని, ప్రజల్లో అవగాహన లోపంతో సైబర్ క్రైమ్ కొంతమేర పెరిగిందని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట ఎస్పీ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన పోలీస్ పెరేడ్ గ్రౌండ్, డాగ్ స్క్వాడ్ రూమ్ ను, నాలుగు సింహాల అశోక స్థూపాన్ని, బుద్ధ విగ్రహాన్ని డిజిపి తిరుమలరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల అమాయకులకు ఫోన్లు చేసి ఫేక్ పోలీసులు, కోర్టులు, లాయర్లు అని సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేసి డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. దీంతో మిగతా 2 లో ...

రైల్వేహబ్‌గా విజయవాడ

- ప్రాజెక్టు అభివృద్ధి పనులు వేగవంతం
- పలు ప్రాజెక్టులకు డీపీఆర్‌లు సిద్ధం చేయండి : ఎంపీ కేశినేని శివనాథ్

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రైల్వేతో ముడిపడిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను సమష్టి భాగస్వామ్యంతో సత్వరం పూర్తి చేసేందుకు అవసరమైన డీపీఆర్‌లను త్వరితగతిన సిద్ధం చేయాలని, ఇప్పటికే చేపట్టిన పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) నరేంద్ర ఎ.పాటిల్ దృష్టికి తీసుకొచ్చారు. రైల్వేతో మిగతా 2 లో ...

ఏసీబీ వలలో తహసీల్దార్ జాహ్నవి

వివరాలు 8 లో ...

శానిటేషన్ కార్మికురాలు ఆత్మహత్యాయత్నం-3

కోటప్పకొండ తిరుణాళ్లను విజయవంతం చేయండి

భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు సమిష్టిగా కృషి చేయాలి : కలెక్టర్ అరుణ్ బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: కోటప్పకొండ తిరునాళ్లలో ఎటువంటి అవాచనీయ ఘటనలు మరియు భక్తులకు అసౌకర్యం జరుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. కోటప్పకొండ వద్ద మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భక్తులు కొండ కింద బస్సు ఎక్కినప్పటి నుండి స్వామివారిని దర్శనం చేసుకుని కొండ దిగే వారకు జాగ్రత్తగా తగుచర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా మంచినీటి వసతి ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎండ తీవ్రతకు భక్తులు ఇబ్బంది పడకుండా అవసరమైన చోట మ్యాట్లు ఏర్పాటు చేయాలన్నారు. నడక మార్గములో తగు టెంట్లు వేయడంతో పాటు ప్రతి 100 మీటర్లకు మంచి నీటి వసతి ఏర్పాటు మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

వేలం ఆపండి

పలికిన సదరు నేత నాలిక మడత పెట్టారని సమాచారం. ప్రస్తుతానికి వేలం పాటను వాయిదా వేయాలని అధికారులకు మౌఖికంగా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో మరో 48 గంటల్లో వేలంపాట వేసేందుకు రెవెన్యూ అధికారుల సర్వం సిద్ధం చేశారని, ఈ దశలో నోటి మాటగా చెబితే కుదరదని వక్ఫ్‌బోర్డు అధికారులు సదరు నేతకు చెప్పినట్లు తెలిసింది. అయినా ఏదో ఒకటి చేసి వేలంపాట ఆపించండి.. అని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో ఏమి చేయాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.

అసలేం జరిగిందంటే...

కృష్ణా జిల్లా పెదపులిపాక గ్రామ పరిధిలో సర్వే నంబరు 87లో 12.59 ఎకరాలు, తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబరు 173లో 4.08 ఎకరాలు, సర్వే నంబరు 176లో 12.92 ఎకరాలు, సర్వే నంబరు 79లో 13.41 ఎకరాలు కలిపి మొత్తం 43 ఎకరాల్లో వక్ఫ్‌బోర్డు భూములు ఉన్నాయి. ఈ భూములను సుమారు 25 ఏళ్లుగా ఒక పారిశ్రామికవేత్త లీజు పేరిట తన గుప్పెట్లో పెట్టుకున్నారని, పైసా కూడా లీజు చెల్లించలేదని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడి ఏపీ వక్ఫ్‌బోర్డు తక్షణమే ఈ భూములను స్వాధీనం చేసుకుని ముస్లిం మైనారిటీలకు లీజుకు ఇవ్వాలని, ముస్లింలు ముందుకు రాకపోతే అర్హత గల రైతులకు లీజుకు ఇవ్వాలని ఆదేశించింది. ఈ మేరకు అధికారులు న్యాయయపరమైన వ్యవహారాలన్నీ పూర్తి చేసి ఈ భూములను లీజుకు ఇచ్చేందుకు వేలం పాట నిర్వహణ బాధ్యతను పెనమలూరు తహశీల్దార్‌కు అప్పగించారు. వక్ఫ్‌బోర్డు అధికారులు సూచిన మేరకు ఈ నెల 31వ తేదీ ఉదయం 11 గంటలకు పెనమలూరు తహశీల్దార్ కార్యాయలయం వద్ద వేలంపాట నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో టాం టాం (దండోరా) కూడా వేయించారు. అయితే, ఆసక్తిగల రైతులు, ముస్లిం మైనారిటీలు బుధవారం ఈ భూములను చూసేందుకు వెళ్లగా... దుక్కి దున్ని నారు వేసేందుకు సిద్ధంగా ఉండటంతో అవాక్కయ్యారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి లీజుకు ఇస్తామని చెప్పిన భూముల్లో పంటలు ఎలా సాగు చేస్తారని, ఒకవేళ ఏవరైనా సాగు చేసేందుకు ప్రయత్నిస్తే అధికారులు ఎలా ఊరుకున్నారని మైనారిటీలు ఆశ్చర్యపోతున్నారు. ఈ వ్యవహారంపై వక్ఫ్‌బోర్డులో ఆరా తీసేందుకు ప్రయత్నించగా, ఎవరూ నోరుమెదపడం లేదని తెలిసింది. దీంతో మళ్లీ వక్ఫ్‌బోర్డు భూముల కథ మొదటికొచ్చినట్లేనని ముస్లిం మైనారిటీలు పెదవి విరుస్తున్నారు. దాదాపు 25 ఏళ్లుగా విలువైన వక్ఫ్ భూములను తన గుప్పెట్లో పెట్టుకుని పైసా కూడా లీజు డబ్బులు చెల్లించని పారిశ్రామికవేత్త అడ్డుపుల్ల వేయడం వల్లే వక్ఫ్‌బోర్డు ముఖ్య నేత వెనకడుగు వేశారని తెలుస్తోంది. అందువల్ల అసలు లీజుకు వేలం పాట నిర్వహిస్తారా.. లేదా.. అనేది వేచి చూడాల్సి ఉంది.

ట్రాఫిక్ సిగ్నల్ కుటుంబ ఆనందానికి గ్రీన్ సిగ్నల్

ఎటువంటి హాని జరగదన్నారు. వాహనాల్లో సీటు బెల్ట్ పెట్టుకోవటం వలన ప్రమాదాలు జరిగినప్పుడు 90 శాతం వరకు రక్షణ ఉంటుందన్నారు. అతివేగంగా వాహనాలు నడపటం, వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకపోతే ఐదు నిమిషాల సమయం మాత్రమే వృధా అవుతుందని, ప్రమాదాలు జరిగి ఆస్పత్రిలో చేరితే నెలలు తరబడి హాస్పిటల్స్ లో కదలకుండా ఉండాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. కలెక్టర్ నాగలక్ష్మీ మాట్లాడుతూ వాహనదారుల స్వీయ రక్షణ కోసమే రహధారి భద్రత నిబందనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. సమావేశం అనంతరం రహదారి భద్రత నిబంధనలపై ఏర్పాటు చేసిన ద్విచక్ర వాహనాల హెల్మెట్ ర్యాలీని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా ఉప రవాణ కమిషనర్ సీతారామిరెడ్డి, గుంటూరు ఆర్టీవో సత్యన్నారయణ ప్రసాద్, తెనాలి ఆర్టీవో శ్రీహరి, గుంటూరు, మంగళగిరి, తెనాలి మోటర్ తనిఖీ అధికారులు, సహాయ మోటరు తనిఖీ అధికారులు మరియు సిబ్బంది, వాహనదారులు, యువత, విధ్యార్థులు పాల్గొన్నారు.

కోటప్పకొండ తిరుణాళ్లను విజయవంతం చేయండి

చేయాలన్నారు. నిరంతర విధ్యత్ ఉండేలా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని, హై టెన్షన్ తీగల వలన వచ్చే ప్రభలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఘాట్ కు అనువైన బస్సులను మాత్రమె వినియోగించాలని ఆర్.టీ.సి అధికారులకు సూచించారు. ఘాట్ రోడ్డుద్వారా భక్తులకు అనుమతి లేదని, మెట్ల మార్గం ద్వారా మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలుకు తప్పిపోయినప్పుడు వారిని గుర్తించేలా చేతికి ట్యాగ్ లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్యూ లైన్ల నిర్వహణ, గుర్తింపు చిహ్నాలు, స్వామి ప్రసాదాల విషయములో తగు ఎర్పాటుచేయాలని తెలిపారు. అవరమైన ప్రధమ చికిత్సా కేంద్రాలును ఏర్పాటు చేయాలని, 108 వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబందిత అవైద్యాదికారికి సూచించారు. భారత స్కౌట్ అండ్ గైడ్స్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. పడిన చెత్తను పడినట్లు వెంటనే ఎత్తి వేయాలన్నారు. ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ సూరజ్ గానోరే, దేవాదాయ శాఖ అదనపు కమీషనర్ చంద్ర కుమార్, రెవిన్యూ డివిజినల్ అధికారి మాధవీ లత, జిల్లా అటవీ అధికారి కృష్ణ ప్రియ, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి జిల్లా అధికారులు తదితరులు పాల్గొనారు.

రాష్ట్రంలో సైబర్ క్రైమ్ పెరిగింది

రాష్ట్రంలో సైబర్ క్రైం రూపంలో దోపిడీ ఎక్కువగా అయిందన్నారు. డిజిపి ద్వారకా తిరుమలరావు నరసరావుపేట ఎస్పీ కార్యాలయంలో ప్రారంభిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యేలు ఎరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, భాష్యం ప్రవీణ్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ లు ఎస్పీ కార్యాలయానికి చేరుకున్నారు. ఇంతలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ ప్రకటించడంతో ఎమ్మెల్యేలు ఎస్పీ కార్యాలయానికి పరిమితమయ్యారు. డిజిపి ద్వారకా తిరుమలరావు ఎమ్మెల్యేలు ఎస్పీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి వెనుతిరిగారు.

రైల్వే హబ్‌గా విజయవాడ

ముడిపడిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఎంపీ కేశినేని శివనాథ్ అధ్యక్షతన డీఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రెవెన్యూ, మునిసిపల్, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. రైల్వేతో ముడిపడిన ఇంజనీరింగ్, పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, ఎస్టేట్ సెక్షన్ల అంశాలపై సమావేశం దృష్టిసారించింది. విజయవాడను ఇబ్బందిపెట్టిన వరదలు పునరావృతం కాకుండా రైల్వే భాగస్వామ్యంతో చేపట్టాల్సిన పనులు నిరాంటంకంగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. డ్రెయిన్లలో పూడికతీత, పారిశుధ్య కార్యక్రమాలతో పాటు మ్యాన్‌హోళ్ల వద్ద ఉండే చెత్తాచెదారం తొలగింపు, సీసీ అప్రోచ్, ఆర్‌వోబీ, ఆర్‌యూబీల మంజూరు, నిర్మాణం, ఆక్రమణల తొలగింపు, డీపీఆర్‌ల తయారీపై చర్చించి, తక్షణ కార్యాచరణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్టులు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థల అభివృద్ధి పనులకు సంబంధించిన డీపీఆర్‌లను వెంటనే సిద్ధం చేసి, అనుమతులు సాధించేలా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం, రైల్వే అధికారుల సమన్వయంతో ప్రజావసరాలను తీర్చే ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి పనులు పూర్తిచేసేందుకు కృషిచేస్తామన్నారు. అవసరం మేరకు త్వరితగతిన జాయింట్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించనున్నామని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థకు రైల్వేశాఖ చెల్లించాల్సిన బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తద్వారా నగరాభివృద్ధికి మరిన్ని నిధులు సమకూరుతాయన్నారు.

ప్రగతి నగర్ వాసులకు పట్టాలివ్వాలి

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు శివారు ప్రగతి నగర్‌లో నివాసముంటున్న వారికి పట్టాలివ్వాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రగతి నగర్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ ఆధ్వర్యంలో 2007 సంవత్సరంలో పాతగుంటూరు భూ పోరాట కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అప్పటి నుంచి ఇక్కడ సుమారు 2000 కాపురాలు నివాసాలు ఉంటున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన ప్రజలకు ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని చెప్పారు. సీపీఐ సాగించిన పోరాటాల ద్వారా ఆ ప్రాంతంలో కచ్చా రోడ్లు, కాలువలు, అలాగే నీటి పంపుల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని వెల్లడించారు. డోర్ నెంబర్లు ఇచ్చారని, అనంతరం ఇంటి పన్ను, ఓట్లు సాధించుకున్నామని వివరించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చని కారణంగా రోడ్లు, కాలువలు అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. ఇక్కడ నివాసాలు ఉంటున్న ప్రతి ఒక్క ఇంటికి కూటమి ప్రభుత్వం పట్టా ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుని, గత అనేక సంవత్సరాలు నివాసం ఉంటున్న వారికి అక్కడే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణాలలో రెండు సెంట్లు స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇచ్చి ప్రతిఒక్క పేద వాడి సొంత ఇంటి కల నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాత గుంటూరు కన్వీనర్ నూతలపాటి వెంకటేశ్వరరావు, అప్పమ్మ, ఏసు, ఎలిసా రావులమ్మ, ఖాజాబీ, ముంతాజ్, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **TANGIRALA SRINIVAS** am father of **TANGIRALA SAI MADHAVA** (As per Astrology) (13 years - Minor Son) previously called as, **TANGIRALA V S M L M SAI MADAVA** (Old name), Resident of Door No:7-19-160/82, Opp: 12th Line, Sarada Colony, Vasantharayapuram, Guntur - 522002, Guntur District, Andhra Pradesh. I have changed my son's name as **TANGIRALA SAI MADHAVA** (New name). Hereafter he will be called as **TANGIRALA SAI MADHAVA** (New name).

పోలీస్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో బుధవారం ఆరవ బెటాలియన్ పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరీని కమాండెంట్ కె.నగేష్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండ్స్ డి.ఆశీర్వాదం, వెంకటేశ్వరరావు, ఏపీఎస్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో రోడ్డు భద్రతా వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : భద్రత వారోత్సవాల్లో భాగంగా రామవాగు నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు సౌత్ డీఎస్పీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని, యువత జాగ్రత్తగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నాగేంద్ర, పోలీసులు పాల్గొన్నారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

అమరావతి రోడ్ బ్రాంచి
హిందూ కాలేజి ఆఫ్ ఫార్మశీ క్యాంపస్, అమరావతి రోడ్, గుంటూరు.
ఫోన్ : 0863-2220088, 2220084.
Mail: amagun@bankofbaroda.com

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

బ్యాంక్ ఆఫ్ బరోడా, అమరావతి రోడ్ బ్రాంచి, గుంటూరు తరుఫున ఈ దిగువ తెలిపిన ఋణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)లకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా **ది.21-06-2024**న బ్యాంక్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీచేసినారని అందరూ గమనించగలరు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 4 మరియు/లేదా రూల్ 8 ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది **11-09-2024** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును **తేది.12-09-2024** న వాడుక భాష మరియు ఇంగ్లీషు దినపత్రికలలో సర్ఫేసి చట్టం యొక్క రూలు 8(1) & 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

కనుక, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 చట్టము నందలి రూల్ 8(6) క్రింద అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబందిత తేదీలోపున పూర్తి బకాయిలను చెల్లించవలసినదిగా 30 రోజుల ప్రకటనను జారీచుయడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజుల లోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మరియు వ్యయాలతో సహా చెల్లించి, బ్యాంక్ స్వాధీనములో ఉన్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చివరి అవకాశం ఇవ్వడమైనది. అట్లు చెల్లించుటలో విఫల మైన ఎడల ఈ క్రింద పేర్కొన్న పద్ధతులలో ఆస్తులు విక్రయించబడుతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి గల వ్యక్తుల నుండి కొటేషన్‌లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారా బహిరంగ వేలం నిర్వహించుట లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా. ఇది చట్టం నందు/అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం క్రింద బ్యాంకునకు లభించే ఇతర హక్కులకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉంటుంది.

ఋణగ్రహీతల వివరములు: 1) మెస్సర్స్ సాయి లక్ష్మి ట్రేడర్స్, తరఫున మేనేజింగ్ పార్ట్నర్ : శ్రీ తన్నీరు శ్రీహరి, తండ్రి: అంకమ్మరావు, నివాసము: డి.నెం. 5-37, టీచర్స్ కాలనీ, జిబిసి రోడ్, కసుకర్రు, పొన్నూరు, పొన్నూరు మండలం, గుంటూరు,ఆంధ్రప్రదేశ్- 522124. **2) శ్రీ తన్నీరు శ్రీహరి, తండ్రి: అంకమ్మరావు, మెస్సర్స్ సాయి లక్ష్మి ట్రేడర్స్ యొక్క మేనేజింగ్ పార్ట్నర్, నివాసము:** ఫ్లాట్ నెం. 206, బి-బ్లాక్, శివ గ్రీన్ వ్యాలీ, అమరావతి రోడ్, గోరంట్ల, గుంటూరు,ఆంధ్రప్రదేశ్-522034, **3)శ్రీమతి తన్నీరు హేమలత, భర్త: తన్నీరు శ్రీహరి, మెస్సర్స్ సాయి లక్ష్మి ట్రేడర్స్ యొక్క పార్ట్నర్, నివాసము:** ఫ్లాట్ నెం. 206, బి-బ్లాక్, శివ గ్రీన్ వ్యాలీ, అమరావతి రోడ్, గోరంట్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034. **మరొక చిరునామా : తన్నీరు హేమలత, భర్త: తన్నీరు శ్రీహరి, భర్త: తన్నీరు శ్రీహరి, నివాసము:** డి.నెం.1-48, వెల్లలూరు, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522212.

సౌకర్యము	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత నోటీసు తేది	స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది
టర్మ్ లోను - 59770600005344 క్యాష్ క్రెడిట్ - 59770500001306	21.06.2024	11.09.2024	12.09.2024

బకాయి మొత్తం: ది.19-06-2024 నాటికి రూ. 5,02,90,272/- (అక్షరాల ఐదు కోట్ల రెండు లక్షల తొంబై వేల రెండు వందల డెబ్బై రెండు రూపాయమలు మాత్రమే) + 20-06-2024 నుండి వర్తించని వడ్డీ మరియు చెల్లించేనాటికి అయ్యే ఇతర ఖర్చులు మొ॥నవి.

ఆస్తి వివరములు :

ప్రైమరీ సెక్యూరిటీ: మెస్సర్స్ సాయి లక్ష్మి ట్రేడర్స్ (గోడౌన్‌లతో పాటు గల రైస్‌మిల్) యొక్క **ఇండస్ట్రియల్ భూమి మరియు అందులోని భవనము,**

ఆస్తి నెం.1 : ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్ జిల్లా, పొన్నూరు మండలం, చింతలపూడి పరిధి, కసుకర్రు గ్రామము, గ్రామ పంచాయతీ, చింతలపూడి గ్రామము లోని డి.నెం.127-3 నందు మొత్తం ఎ.3-08 సెంట్ల విస్తీర్ణములో 5414-65 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని శ్రీ నీలిశెట్టి రైస్ మిల్లుకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మోతమర్రు సుబ్రహ్మణ్యం మరియు ఐనంపూడి శ్రీనివాసరావు యొక్క ఆస్తి- 269 లింకులు, **దక్షిణం:** నీలిశెట్టి వెంకట శివకుమారి యొక్క భూమి- 418 లింకులు, **పడమర:** నీలిశెట్టి వెంకట శివకుమారి యొక్క భూమి-265 లింకులు, **ఉత్తరం :** కొసరాజు విజయలక్ష్మి, మారుపూడి శేషగిరిరావు, సారాను మురళీకృష్ణ నుండి కొంత విస్తీర్ణము మరియు 2వ ఐటమ్ ఆస్తి కొంత విస్తీర్ణము మరియు నీలిశెట్టి రైస్ ఇండ్రస్ట్రీస్ యొక్క రోడ్డు కొంత విస్తీర్ణము - 30 లింకులు నుండి మొత్తం -420 లింకులు. ఈ హద్దుల మధ్యగల 5414-65 చ॥గ॥లు లేదా 4526.64 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము, 5269 చ॥అ॥ల ఎ.సి.సి. రైస్ మిల్, 6025 చ॥అ॥ల ఎ.సి.సి. గోడౌన్, 756 చ॥అ॥ల ఆర్.సి.సి. బిల్డింగ్, 335 చ॥అ॥ల ఆర్.సి.సి. జనరేటర్ రూమ్ ఆస్తి.

ఐటమ్ నెం.2 : (ది.30-09-2008 నాటి దస్తావేజు నెం.14 టికె-ఐవి/2008 ప్రకారం) గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్ జిల్లా, పొన్నూరు మండలం, చింతలపూడి పరిధి, కసుకర్రు గ్రామము, గ్రామ పంచాయతీ, చింతలపూడి గ్రామము లోని డి.నెం.127-3, డి.నెం.125-1 నందు మొత్తం ఎ.3-08 సెంట్ల విస్తీర్ణములో 35 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** నీలిశెట్టి రైస్ ఇండస్ట్రీస్ యొక్క భూమి - 2 అ॥లు, **దక్షిణం:** నీలిశెట్టి రైస్ ఇండస్ట్రీస్ యొక్క భూమి - 180 అ॥లు, **పడమర:** నీలిశెట్టి వెంకట శివకుమారి యొక్క భూమి-1-6 అ॥లు, **ఉత్తరం :** కొసరాజు విజయలక్ష్మి, మారుపూడి శేషగిరిరావు, సారాను మురళీకృష్ణ యొక్క ప్రహారీగోడ -180 అ॥లు. ఈ హద్దుల మధ్యగల 35 చ॥గ॥లు లేదా 29.26 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము, మొత్తం 5449-65 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని మెస్సర్స్ నీలిశెట్టి రైస్ ఇండ్రస్ట్రీస్ పేరునగల రైస్ మిల్, గోడౌన్స్, ఇతర మిషనరీ మరియు పరికరములు మొ॥నవి మరియు అందులోని అనుభుక్తపు హక్కులతో సహా ఆస్తి.

కొలేటరల్ సెక్యూరిటీస్: **తనఖాపుంచబడిన ఆస్తుల మొత్తం విస్తీర్ణం మరియు హద్దుల వివరాలు:**

ఆస్తి నెం.2 : గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ జిల్లా, ప్రత్తిపాడు మండలం, నిమ్మగడ్డవారిపాలెం గ్రామపంచాయతీ ఏరియా, ప్రత్తిపాడు గ్రామము, డి.నెం.285-1, సమీప డోరు నెం.6-15 నందు 8954 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మున్నంగి సాంబిరెడ్డి యొక్క భూమి, **దక్షిణం:** గవర్నమెంట్ డొంక, **పడమర :** ఇనగంటి సుబ్బాయమ్మ యొక్క భూమి, **ఉత్తరం:** ఉస్తేపల్లి వీరారెడ్డి, వణుకూరి శేషిరెడ్డి యొక్క భూమి. ఈ హద్దుల మధ్యగల 8954 చ॥గ॥లు లేదా 7486-70 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము ఆస్తి.

ఆస్తి నెం.3 : బాపట్ల జిల్లా, భట్టిప్రోలు సబ్ జిల్లా, నగరం మండలం, అద్దంకివారిపాలెం గ్రామపంచాయతీ ఏరియా, ధూళిపూడి గ్రామము లోని డి.నెం.68/1, 77/1ఎ, 77/2, సమీప డోరు నెం.4-3 నందు 387.2 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** యదమ గంగాశివపార్వతి యొక్క భూమి, **దక్షిణం:** 18 అ॥ల వెడల్పుగల రోడ్డు, **పడమర :** బచ్చు బసవమ్మ యొక్క భూమి, **ఉత్తరం:** 5 లింకుల వెడల్పుగల డ్రైయిన్ కాలువ. ఈ హద్దుల మధ్యగల 387.2 చ॥గ॥లకు సమానమైన 323.77 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము ఆస్తి.

ఈ నోటీసు బ్యాంకువారికి ప్రస్తుతము అమలు లోనున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగము వాటిల్లకుండా జారీచేయబడినది.

స్థలం: గుంటూరు, తేది: 24-01-2025 సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

హెల్మెట్ తప్పనిసరి : ఎస్ఐ రవిబాబు

విశాలాంధ్ర-మాచర్ల: ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం తప్పనిసరని మాచర్ల రూరల్ ఎస్సై పోపూరి రవిబాబు అన్నారు. బుధవారం ఎస్సై రవిబాబు మాట్లాడుతూ హెల్మెట్ వాడి రోడ్డు ప్రమాదాల నుండి కాపాడుకోవాలన్నారు. బైక్, ఆటో వంటి వాహనాలలో పరిమితికి మించి ప్రయాణించరాదన్నారు. డ్రైవింగ్ సమయాలలో వాహన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడిన, మద్యం సేవించి వాహనాలు నడిపినా చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసుల నమోదుకు వెనుకాడేది లేదన్నారు.

శ్రీనగర్‌లో వరిగడ్డి వాములు దగ్ధం

విశాలాంధ్ర-దాచేపల్లి: మండలంలోని శ్రీనగర్ గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు వరిగడ్డి వాములు దగ్ధమయ్యాయి. పిడుగురాళ్లతో పాటు గామాలపాడులోని సాగర్ సిమెంట్స్ కర్మాగారం నుంచి రెండు అగ్నిమాపక వాహనాలు వచ్చి మంటలను ఆర్పి వేశాయి. దాంతో ప్రమాదం తప్పింది. రూ.15 వేలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు నాగిరెడ్డి చెప్పారు.

19వ వార్షికోత్సవ గోడ ప్రతుల ఆవిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి : దక్షిణ శిరిడీగా పేరొందిన పెద్ద వడ్లపూడిలోని భగవాన్ శ్రీ సత్య షిరిడీ సాయిబాబా మందిర 19వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం తెలిపారు. బుధవారం మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలోని భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం వద్ద విలేకర్ల సమావేశంలో పాతూరి నాగభూషణం మాట్లాడుతూ ఫిబ్రవరి మూడవ తేదీ 19వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించునున్నట్లు ఆయన తెలిపారు. టీడీపీ బోర్డు మెంబర్ శాంతారామ్, రామినేని ధర్మ ప్రచారక్ రాఘవయ్యలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా ఈ సంవత్సరం కూడా భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా 19వ వార్షికోత్సవాన్ని ఫిబ్రవరి నెల మూడో తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం నాలుగు గంటల నుంచి పూజా కార్యక్రమాలతో మొదలవుతాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ గోడ ప్రతులను ఆవిష్కరించారు.

నేటి సమస్యలకు గాంధీయిజమే పరిష్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేడు భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గాంధీయిజమే శరణ్యమని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ అన్నారు. గుంటూరులోని జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో 'గాంధీజీ ఆశించిన సమాజం-నేటి పరిస్థితులు' అనే అంశంపై జనచైతన్య వేదిక హాలులో చర్చా గోష్టి బుధవారం జరిగింది. ఈ చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. డొక్కా మాణిక్యవర ప్రసాద్ మాట్లాడుతూ గాంధీజీ అవసరం గతం కన్నా నేడు ఎక్కువగా ఉందని, హింస, కుల, మత, ప్రాంతీయ తత్వాలు, అవినీతి, వినియోగతత్వం లాంటి సమస్యల పరిష్కారానికి గాంధీయిజం పరిష్కారాలు చూపిస్తుందన్నారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ గాంధీజీ దక్షిణాఫ్రికాలోనే సత్యాగ్రహం ఆయుధాన్ని ఉపయోగించా రని, రైతు సమస్యలపై, అంటరాని తనంపై ఉద్యమిస్తూ, స్వదేశీ వస్తువులను ప్రోత్సహిస్తూ, విదేశీ వస్తువులను బహిష్కరిస్తూ, స్వరాజ్ సాధన లక్ష్యంతో స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయులను భాగస్వామ్యం చేశారన్నారు. నేడు దేశంలో ఎగుమతులు కన్నా దిగుమతులు 122 బిలియన్ డాలర్లు లోటుగా ఉందని, 1948లో ఒక డాలర్ విలువ 3.30 రూపాయలు పైసలు ఉంటే నేడు 86.57 రూపాయలకు చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ గాంధీయన్ స్టడీస్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ డిఏఆర్. సుబ్రమణ్యం, ఏఎన్‌యూ అంబేద్కర్ పీఠం రిటైర్డ్ ప్రొఫెసర్ ఎన్.శామ్యూల్ మాట్లాడారు. ఈ చర్చా గోష్టిలో ధనుంజయ రెడ్డి, ముజీబ్ భాషా, అనంతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

31న నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్ ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన జాబ్ మేళ ఏర్పాటు చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం జరిగే జాబ్ మేళాను నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ.తమ్మాజిరావు కోరారు. జాబ్ మేళాలో రుద్ర కార్పొరేటివ్ సర్వీసెస్, ఇన్నోవ్ సోర్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ముతూట్ ఫైనాన్స్, ఎస్‌బీఐ పేమెంట్, క్రెడిట్ ఆక్సిస్ గ్రామీణ్ లెమిటెడ్ వంటి పలు రకాల కంపెనీలు పాల్గొంటాయన్నారు. జీతం విద్యార్హతను బట్టి సుమారు రూ.12 వేల నుంచి రూ.35 వేలు వరకు ఉంటుంది. ఈ జాబ్ డ్రైవ్‌కు ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసి, పీజీ విభాగాల వరకు వరకు చదివిన 18-40 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువత వారి బయోడేటా లేదా రెస్యూమ్, విద్యార్హత సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్‌పోర్ట్ ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. వివరాలకు పి.శ్రీకాంత్ సెల్ 9492158153, నాని నాయక్ సెల్ 9010585360 సంప్రదించాలన్నారు. ఔత్సాహిక యువతి యువకులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration అనే వెబ్ సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.

గుంటూరులో సిటీ బస్సులు ఏర్పాటుకు ప్రణాళికలు : పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పబ్లిక్ ట్రాన్స్ పోర్టు వాహనాలు (సిటి బస్సులు) ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని కేంద్ర గ్రామీణా భివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నగరంలో పబ్లిక్ ట్రాన్స్ పోర్టు నిర్వహణ, శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ సమయంలో ట్రాఫిక్ మళ్ళింపు మార్గాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ నగర విస్తరణకు అనుకూలంగా ప్రజల రవాణాను పెంచే అవకాశాలను పరిశీలించాలన్నారు. సిటి బస్సు స్టాపుల ఏర్పాటు, స్టాపింగ్ సమయం రెగ్యూలైజేషన్ కు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రైవేటు సిటి బస్సుల సర్వీసులను పెరిగిన నగర పరిధికి అనుగుణంగా సర్వీసులు పెంచేందుకు రవాణాశాఖ, ఆర్టీసీ ప్రతిపాదనలు సిద్ధం చేసి రెండు వారాల్లో అనుమతుల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. నూతన రూట్లపై అనుమతుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలన్నారు. నూతన రూట్లలో ఈవీ బస్సులను మాత్రమే నడపాలని ప్రవేటు సిటి బస్సు ఆపరేటర్స్ కు సూచించారు. శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణం సమయంలో ట్రాఫిక్ మళ్ళించే రహదారుల మరమ్మత్తులు, అభివృద్ధి , విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సిటిబస్సు రూట్స్ విస్తరణ అనుమతులు రెండువారాల్లో జిల్లా రవాణా కమిటీ సమావేశం నిర్వహించి పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, శాసనసభ్యులు మహ్మద్ నజీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా ఉప రవాణా కమిషనర్ సీతారామిరెడి, ఆర్టీసీ ఆర్ ఎం కృష్ణకాంత్, ట్రాఫిక్ డీఎస్పీ రమేష్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి డొంకరోడ్డు మూడు వంతెనల వద్ద జరుగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులను పరిశీలించారు. ఆర్ యూ బీ పనులు ప్రారంభించిన తరువాత నగరపాలక సంస్థ మంచినీటి పైపులైను లీకులు రావటంతో పనుల జాప్యం జరుగుతుందని రైల్వే అధికారులు కేంద్ర మంత్రికి తెలిపారు. ప్రీకాస్ట్ బ్లాక్స్ తో ఆర్ యూ బీ నిర్మాణ పని ప్రారంభమైమదని ఫిబ్రవరి 15వ తేది నాటికి రైల్వే పనులు పూర్తి అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఏడీఆర్ఎం సైమన్, సీపీఎం మనోహర రెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

శానిటేషన్ కార్మికురాలు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తున్నట్టు సమాచారం అందడంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగడి కార్మికురాలు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఘటన నాగార్జునసాగర్ ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి బొలేద్దుల అన్నమ్మ సాగర్ వైద్యశాలకు చేరుకొని బాధితురాలు బిచ్చాల అమరలింగమ్మను పరామర్శించారు. ఈ సందర్భంగా బోలెద్దుల అన్నమ్మ విలేకరులతో మాట్లాడుతూ పదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా శానిటేషన్ కార్మికులను తొలగి స్తున్నామంటూ చెప్పటం దుర్మార్గమన్నారు. కార్మికుల విషయంలో రాజకీయం తగదన్నారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కాంట్రాక్టు కార్మికులను విధుల నుంచి తొలగించడంలో అర్థం లేదన్నారు. బాధితురాలు అమరలింగమ్మకు ఏఐటీయూసీ అండగా ఉంటుందన్నారు, ఆమెకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్నారు. సమావేశంలో సీపీఐ మాచర్ల టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు ఉన్నారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624
కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517,
బ్రాంచ్ చిరునామా: శ్రీనివాస్, డి.నం.57-2-15, కిలారువారి వీధి, పంటకాలువ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.
అధీకృత అధికారి: సంప్రదించు వ్యక్తి: ఓంకారేష్ జి, మొబైల్ నం.: 9902067892, Email Id: authorised.officer@muthoot.com

స్థిర ఆస్తుల విక్రయానికి ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6)తో చదివే ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయ ప్రకటన.

రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) నుండి ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌కు రావల్సిన బకాయిలు ప్లస్ వడ్డీ తిరిగి పొందేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) కింద జారీ చేయబడిన డిమాండ్ నోటీసు (లు) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడిన ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ కు తనఖా పెట్టిన/ఆధీనం చేసిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తులను "ఎచ్చట ఉన్నది అలాగే", "ఉన్నది ఉన్నట్లు", "అక్కడ ఉన్నది ఏమైనా" మరియు "రీకోర్స్ లేని పద్ధతిలో"" ఈ కింద పేర్కొన్న రుణాఖాతాల్లోని ఆస్థి(లు)లు విక్రయించబడునని ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. విక్రయం వెబ్ పోర్టల్: https://sarfaesi.auctiontiger.net/EPROC/ పై ఇ-వేలం ద్వారా నిర్వహించబడును.

వ. నం.	రుణఖాతా సంఖ్య /రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ తనఖాదారు(లు) పేరు	మొత్తం బకాయి (రూ.లు) & వర్తించే భవిష్యత్తు వడ్డీ	స్వాధీన టైప్& తేదీ	తనిఖీ తేదీ మరియు సమయం	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఇఎండి)	ఇ-వేలం తేదీ & సమయం	బిడ్ సమర్పణకు చివరి తేదీ
1.	**MHFLPNCVIJ000005003503** 1. కె దుర్గా భవాని అలియాస్ కలతోటి దుర్గా భవాని, 2. కలతోటి సాయి నవీన్, 3. వేము ఏడుకొండలు (హామీదారు)	06-జనవరి, 2025 నాటికి రూ.17,97,153/-(పదిహేడు లక్షల తొంభైఏడు వేల నూట యాభైమూడు రూపాయలు మాత్రమే)	లాంఛనప్రాయ స్వాధీనత తేదీ: 16, ఆగస్టు-2024	04/ఫిబ్రవరి/2025, ఉ.11.00 గం. నుండి మ.03.00 గం.లు	రూ.18,02,000/- (పద్దెనిమిది లక్షల రెండువేల రూపాయలు మాత్రమే)	రూ.1,80,200/- (ఒక లక్షా ఎనభైవేల రెండు వందల రూపాయలు మాత్రమే)	05-మార్చి-2025 ఉ.11.00 గం. నుండి మ.12.00 గం.లు	04-మార్చి-2025 ఉ.10.00 గం. నుండి సా.5.00 గం.లు
	హామీగా పెట్టిన ఆస్తి(లు) వివరాలు : కృష్ణ జిల్లా ప్రస్తుతం ఎన్‌టీఆర్ జిల్లా కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్, వీరులపాడు మండలం, జగన్నాధపురం గ్రామం, జిపి ఆర్.ఎస్.నం. 25/1, డోర్ సం:2-84, అసెస్‌మెంట్ సం: 184, ఆర్‌సిసి పైకప్పు భవనంతో పాటు 98.22 చదరపు గజాల కొలత భూమి యొక్క ఆస్తి మొత్తంగా. సరిహద్దులు: తూర్పు: మిలా బాలయ్య ఆస్తి -34 అ॥లు, దక్షిణం: రోడ్డు 26 అ॥లు, పడమర: సింగు వెంకటేశ్వర్లు ఉమ్మడి దారి -34 అ॥లు, ఉత్తరం: రాముల సారి ఆస్తి 26 అడుగులు మరియు అందులో రుణగ్రహీత పేరుతో ఉన్న అన్ని నిర్మాణాలు మరియు మెరుగుదలలు.							
2.	**MHFLPROCHI000005008161** 1.యామినేని రాంబాబు 2. వీరంకి సావిత్రి	06-జనవరి, 2025 నాటికి రూ.9,40,196.04/- (తొమ్మిది లక్షల నలభైవేల నూట తొంభై ఆరు రూపాయల నాలుగు పైసలు మాత్రమే)	లాంఛనప్రాయ స్వాధీనత తేదీ: 16, డిసెంబరు -2024	04/ఫిబ్రవరి/2025, ఉ.11.00 గం. నుండి మ.03.00 గం.లు	రూ.18,18,000/- (పద్దెనిమిది లక్షల పద్దెనిమిది వేల రూపాయలు మాత్రమే)	రూ.1,81,800/- (ఒక లక్షా ఎనభై ఒక్క వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే)	05-మార్చి-2025 మ.12.00 గం. నుండి మ.01.00 గం.లు	04-మార్చి-2025 ఉ.10.00 గం. నుండి సా.5.00 గం.లు
	హామీగా పెట్టిన ఆస్తి(లు) వివరాలు : గుంటూరు జిల్లా, తెనాలి రీజియన్ డివిజన్, రేపల్లె సబ్ డివిజన్ ప్రాంతం, దిండి గ్రామ పంచాయతీ ఏరియా, దిండి గ్రామ సర్వే నం. 54/2, ఎసి 0.78 సెంట్ల సెటిల్‌మెంట్ ఆస్తి. హద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: మిగిలిన భూమి (యామినేని మంగమ్మ), పడమర : సొంటి వెంకయ్య మరియు ఇతరుల భూమి, ఉత్తరం: గుడిపల్లి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల భూమి. పై సరిహద్దుల పరిధిలో 726 చదరపు గజాలు (లేదా) 606.936 చదరపు మీటర్ల ఖాళీ భూమి. ఈ భూమి దిండి గ్రామ పంచాయతీకి ఆనుకుని ఉన్నది. డోర్ నం: 1-54/ఎ.							
3.	**MHFLREFGUN000005006079** 1. షేక్ జాన్‌సైదా 2. షేక్ ఖాదర్‌బీ	06-జనవరి, 2025 నాటికి రూ.12,04,359.00/- (పన్నెండు లక్షల నాలుగు వేల మూడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే)	లాంఛనప్రాయ స్వాధీనత తేదీ: 17, డిసెంబరు -2024	04/ఫిబ్రవరి/2025, ఉ.11.00 గం. నుండి మ.03.00 గం.లు	రూ.14,10,000/- (పధ్నాలుగు లక్షల పదివేల రూపాయలు మాత్రమే)	రూ.1,41,000/- (ఒక లక్షా నలభై ఒక్క వేల రూపాయలు మాత్రమే)	05-మార్చి-2025 మ.01.00 గం. నుండి మ.02.00 గం.లు	04-మార్చి-2025 ఉ.10.00 గం. నుండి సా.5.00 గం.లు
	హామీగా పెట్టిన ఆస్తి(లు) వివరాలు : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు సబ్-జిల్లా, అచ్చంపేట మండలం, అచ్చంపేట గ్రామ పంచాయతీ, చమ్మారు గ్రామం, సర్వే నం: 324/2, డోర్ నం.: 11-70, ప్లాట్ నం.:12 (దక్షిణం పక్క భాగం), విస్తీర్ణం: 204 చదరపు గజాల నుండి 79-44 చదరపు గజాల ఖాళీ స్థలం. హద్దులు: ఉత్తరం: షేక్ వేల్పూరి దస్తగిరి స్థలం-55 అ॥లు, దక్షిణం: షేక్ నస్నీబీ ప్లాట్ నం: 13 స్థలం-55 అ॥లు, తూర్పు: మట్టుపల్లి సునీత ప్లాట్‌నం.7 స్థలం-13 అ॥లు, పడమర: 18 అ॥ల వెడల్పు రోడ్డు-13 అ॥లు.							

నియమ నిబంధనలు: 1) ఈ ఇ-వేలం సర్ఫేసీ చట్టం, 2002 క్రింద ఉన్న మార్గదర్శకాల ప్రకారం ఈ కింద పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు లోబడి మరియు ఉద్దేశించిన బిడ్డర్లు సమర్పించాల్సిన ఆఫర్/టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు కచ్చితంగా లోబడి ఉంటుంది. 2) అమ్మకం **"ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" "అక్కడ ఉన్నది ఏదైనా" మరియు "రీకోర్స్ లేకుండా"** షరతులతో విక్రయించబడును. 3) ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలం పోర్టల్ అనగా https://sarfaesi.auctiontiger.net/EPROC/ నందు లభ్యమయ్యే నిర్దిష్ట బిడ్/ఆఫర్/టెండరులో ఆఫర్/బిడ్‌ను తప్పనిసరిగా "ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్" పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో తీసిన ధరావత్తు సొమ్ము డిపాజిట్ ("ఇఎండి")తో పాటు సమర్పించవలెను. ఆసక్తిగల బిడ్డర్ బిడ్/టెండరు/ఆఫర్ డాక్యుమెంట్స్‌తో పాటు కేవైసీ డాక్యుమెంట్లు అనగా పాన్‌కార్డు నకలు, బిడ్డర్ ఐడెంటిటీ ధ్రువీకరణ పత్రం మరియు చిరునామా ధృవీకరణ, పాస్‌పోర్ట్ నకలు, ఎన్నికల కమిషన్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవాటి నకలు కూడా జతచేయాలి. 4) ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు, ఆస్తి(లు)కి సంబంధించి అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం వెల్లడించినవి తప్ప, ఎటువంటి రుణభారాలు/క్లెయిమ్‌లు లేవు. అయితే ఎంహెచ్‌ఎఫ్‌సిఎల్ చట్టబద్ధమైన బకాయిలు/రుణభారాలు/ మూడవ పక్షం క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/మునిసిపల్ పన్నులు, నిర్వహణ / సొసైటీ ఛార్జీలు, విద్యుత్ మరియు నీటి పన్నులు లేదా స్టాంప్ డ్యూటీ, జిఎస్‌టి, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఛార్జీలు మరియు పేర్కొన్న ఆస్తులకు సంబంధించి విక్రయ ధృవీకరణ పత్రం రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఏదైనా ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా ఏదైనా ఇతర బకాయిలకు బాధ్యత వహించదు. విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు చెల్లించాలి. ఆసక్తిగల బిడ్డర్లు ఆసక్తిగల బిడ్డర్లు రుణభారాలు, ఆస్తి యొక్క టైటిల్ గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేసుకుని సంతృప్తి చెందాలి. 5) విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు తుది బిడ్ మొత్తంలో 25% (ఇప్పటికే చెల్లించిన 10శాతం ఇ.ఎం.డి సర్దుబాటు చేసిన తర్వాత) అధీకృత అధికారి బిడ్‌ను ఆమోదించిన తర్వాతి పని దినాలలోపు చెల్లించాలి. 6) అమ్మకపు ధరలో మిగిలిన 75% మొత్తాన్ని అధీకృత అధికారి విజయవంతమైన కొనుగోలుదారుకు అమ్మకం యొక్క ధృవీకరణను తెలియజేసిన 15 రోజులలోపు లేదా అధీకృత అధికారి రాతపూర్వకంగా మరియు పూర్తిగా వారి అభీష్టానుసారం అంగీకరించిన, పొడిగించిన వ్యవధిలోగా చెల్లించవలెను. విజయవంతమైన బిడ్డర్ చెల్లింపులో డీఫాల్ట్ అయితే, ఇప్పటికే డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని తిరిగి వేలానికి ఉంచబడుతుంది మరియు డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతకు ఆస్తి మరియు మొత్తానికి సంబంధించి ఎటువంటి క్లెయిమ్ ఉండదు. 7) ఇఎండి డిపాజిట్ చేసిన ఆసక్తిగల బిడ్డర్ ఇ-వేలం పోర్టల్‌లోకి లాగిన్ అవ్వడంలో, బిడ్ సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటిలో ఏదైనా సహాయం అవసరమైతే, పని దినాలలో కార్యాలయ వేళల్లో మా సర్వీస్ ప్రొవైడర్ **M/s e-Procurement Technologies Limited** – (ఆక్షన్ టైగర్), హెల్ప్‌లైన్ నం.లు: 9173528727 & 6351896643, శ్రీ మౌలిక్ శ్రీమాలి ఇ-మెయిల్ ఐడి: **maulik.shrimali@auctiontiger.net** ని సంప్రదించవచ్చు మరియు ఏదైనా ఆస్తి సంబంధిత ప్రశ్నల కోసం పైన పేర్కొన్న విధంగా అధీకృత అధికారిని సంప్రదించవచ్చు. 8) ఎటువంటి కారణం చూపకుండానే ఏదైనా/అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఉద్దేశిత బిడ్డర్ల నుండి స్వీకరించబడిన అన్ని బిడ్‌లు ఎంహెచ్‌ఎఫ్‌సిఎల్‌పై ఎటువంటి బాధ్యత/క్లెయిమ్ లేకుండా వారికి తిరిగి ఇవ్వబడతాయి. 9) హామీగా పెట్టిన ఆస్తిని తిరిగిపొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. 10) ఇక్కడ షెడ్యూల్ చేయబడిన వేలం ఏదైనా కారణం చేత విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం నిర్వహించి సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను అమలు చేయవచ్చని దయచేసి గమనించండి. 11) అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి మా వెబ్‌సైట్ https://muthoothousing.comమరియు ఎం/ఎస్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్) యొక్క వెబ్‌పోర్టల్ https://muthoothousing.com-(ఆక్షన్ టైగర్) మరియు యొక్క వెబ్ పోర్టల్ https://sarfaesi.auctiontiger.net/EPROC/ చూడండి.

ఇందుమూలంగా రుణగ్రహీతలు/హామీదారు(లు)/తనఖాదారు(లు లకు సర్ఫేసీ చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల్లోని రూల్ 8 & 9 ప్రకారం చట్టబద్ధ 30 రోజుల నోటీసు ఇవ్వడమైనది.

ప్రదేశం: కృష్ణా, తేదీ: 29-జనవరి-2025 — **సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున**

బాధిత రైతులకు తగిన న్యాయం చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలం గామాలపాడు లోని ఓ సిమెంటు కర్మాగారానికి సంబంధించిన బాధిత రైతులకు తగిన న్యాయం చేయాలని భూ పోరాట కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కమిటీ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. రెండు దశాబ్దాల కితం ఓ సిమెంటు పరిశ్రమ యాజమాన్యం గామాలపాడు పంచాయతీ పరిధిలో దాదాపు రెండు వేల ఎకరాల సాగు భూములను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు కర్మాగారం నిర్మించకుండా కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని పేర్కొన్నారు. ఊరి అభివృద్ధి మర్చి పోయినట్లు వాపోయారు. అతి తక్కువ ధరకు పొలాలను కొనుగోలు చేసిన యాజమాన్యం రైతులకు తీరని అన్యాయం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కావున సిమెంటు పరిశ్రమ ఊసే ఎత్తని యాజమాన్యం నుంచి భూములను తీసుకొని రైతులకు అప్పగించాలని కోరారు . వాటిని సాగు చేసుకొని జీవనం సాగిస్తామని తెలిపారు. ప్రభుత్వ పరంగా తమకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. దీనిపై మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో గామాలపాడు భూ పోరాట కమిటీ సభ్యుడు, గుంటూరు 36వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు రోళ్ళ కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

భావితరాలకు చరిత్ర అందించాలి

విశాలాంధ్ర-తెనాలి : భావిత రాలకు చరిత్రను దృశ్య రూపంలో అందించాలని దర్శకుడు రత్నాకర్ అన్నారు. ఐదేళ్లు శ్రమించి తెనాలి లో జరిగిన స్వాతంత్ర ఉద్యమాన్ని పరిశోధన చేసిన ప్రతిఫలమే వీరస్థలి తెనాలి సాధించిన విజయమని రత్నాకర్ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన సుమిత్ మీడియా మోర్ట్ ఫౌండేషన్ సంస్థ ఉత్తమ ఫ్రీడమ్ ఫైట్ డాక్యుమెంటరి చిత్రంగా వీరస్థలి తెనాలి ఎంపిక చేసినట్లు రత్నాకర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సత్యనారాయణ టాకీస్ రోడ్డు టాలెంట్ ఎక్స్‌ప్రెస్ న్యూస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కంచర్లపాలెం గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు చుక్కపల్లి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన వీరస్థలి తెనాలి చిత్రానికి ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ తరుపు అవార్డు దక్కడంపట్ల చిత్ర యూనిట్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తన తదుపరి చిత్రం శిశిరం సినిమాను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఫిబ్రవరి 9న హైదరాబాద్ పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయంలో నిర్వహించే ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌లో సినిమాను ప్రదర్శించి అవార్డు ప్రదానం చేయనున్నట్లు చిత్ర మాటల రచయిత అయినాల మల్లేశ్వరరావు తెలిపారు. సీనియర్ పాత్రికేయులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ దేశ చరిత్రను దృశ్యకావ్యంగా మలిచిన రత్నాకర్ మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో గరికపాటి సుబ్బారావు, బిదుగు మోహనరావు, మునిపల్లి శ్రీకాంత్, ప్రకాశరావు, మహేష్, మధు, వి.భూషణం, సినీ కొరియోగ్రాఫర్ అమ్మ సుధీర్, కిరణ్, హేమంత్, కనపర్తి బెన్‌హర్, చిత్ర నటీనటులు పాల్గొన్నారు.

మహోత్సవం... ఘన విజయోత్సవం

విశాలాంధ్ర-పెదకాకాని : క్రైస్తవ ఆధ్యాత్మిక సంఘ అభివృద్ధికి, మానవాళి సంక్షేమానికి చేస్తున్న నమ్మకమైన సేవకు ప్రతిఫలంగా దేవుడు తన దయాకిరీటం, ఆనంద కిరీటం ప్రతిఒక్కరికి అందజేస్తారని బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ జె.శామ్యేల్ కిరణ్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాల ప్రాంగణంలో వేయబడిన పందిరిలో ఫాదర్ ఎం.దేవదాసు అయ్యకు దేవుడు బయలపరిచిన 87వ బైబిల్ మిషన్ మహోత్సవాలు బుధవారం ముగిసాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభమైన మహోత్సవాలు నాలుగు రోజులపాటు దేవునికి మహిమకరంగా, ప్రజలందరికీ దీవెనకరముగా కొనసాగాయని రెవరెండ్ జె.శామ్యేల్ కిరణ్ తెలిపారు. ప్రతిఒక్కరూ దేవుని దయలో వర్ధిల్లాలని, దేవుని కృపకు పాత్రులు కాగలరన్నారు. దైవ ప్రార్థన, దేవుని దీవెనలు, పరిశుద్ధుల ఆశీర్వాదాలతో ఈ సంవత్సరం మహోత్సవాలు ఘన విజయోత్సవ సభగా ముగిసింది అన్నారు.

ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ మంగళగిరి బ్రాంచ్ వార్షికోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ మంగళగిరి బ్రాంచ్ 8వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ మంగళగిరి బ్రాంచ్ 8వ వార్షికోత్సవాన్ని బ్యాంక్ ఆవరణలో బ్యాంకు సిబ్బంది ఖాతాదారుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు జోనల్ మేనేజర్ ఎన్ఎస్ఆర్ మూర్తి, డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావులు మాట్లాడుతూ ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ మంగళగిరి బ్రాంచ్ ప్రారంభించి 8 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా బ్యాంక్ ఆవరణలో ఖాతాదారులకు బ్యాంక్ అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ బ్యాంక్ చిరు వ్యాపారులకు, వ్యాపారస్తులకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తుందని తెలిపారు. ముందుగా కమిటీ మెంబర్ నాగకుమారి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి బ్రాంచ్ మేనేజర్ రవిశంకర్, కమిటీ మెంబర్లు బత్తూరి మోహనరావు, ఆలా సాంబశివ రావు, పిల్లమర్రి నాగేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల బలోపేతం చేసేలా పునర్నిర్మాణ ప్రక్రియ : ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పాఠశాల పునర్నిర్మాణ ప్రక్రియ పాఠశాలను బలోపేతం చేసే విధంగా ఉండాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.పెదబాబు, డీకే సుబ్బారెడ్డిలు ఒక ప్రకటనలో అన్నారు. జీఓ 117 సవరణకు వచ్చిన మెమోలో ప్రతి గ్రామ పంచాయతీలో 60 మంది విద్యార్థులు ఉన్నచోట ఒక మోడల్ స్కూల్ గాను, మిగిలిన పాఠశాలలలోని మూడు, నాలుగు, ఐదు తరగతులను మోడల్ స్కూల్‌లో విలీనం చేసి ఆ పాఠశాలను ఫౌండేషన్ స్కూల్స్‌గా మార్చుట వలన ఫౌండేషన్ స్కూల్స్‌లలో విద్యార్థులు డ్రాప్ అవుట్‌లుగా మారే అవకాశం ఉన్నందున ఈ విధానాన్ని ఎస్టీయూ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ప్రతి పంచాయతీలో 60 మంది ఉన్న స్కూలు మోడల్ స్కూల్‌గా మారుస్తూ మిగిలిన పాఠశాలలను బేసిక్ స్కూల్స్ గానే కొనసాగించాలని, ఫౌండేషన్ స్కూల్స్‌ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించుటకు వీలుగా సబ్జెక్టు టీచర్స్‌తో బోధన జరపాలని, హైస్కూల్స్‌లో రోల్‌తో సంబంధం లేకుండా ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక గ్రేడ్-2 హెచ్ఎం పోస్టు, ఒక పీడీ పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్థానికంగా ఉన్న ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని పాఠశాల విద్యా వ్యవస్థను బలోపేతం చేసే విధంగా పాఠశాలల పునర్నిర్మాణ ప్రక్రియ చేపట్టాలని తెలియజేసినందున ఆ విధంగా క్షేత్రస్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు విద్యా వ్యవస్థ బలోపేతం అయ్యేవిధంగా ఉపాధ్యాయ సంఘాల సూచనలతో పాఠశాలల నిర్మాణ ప్రక్రియ చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తెనాలి ఎన్ఎస్ఎస్ఎం మున్సిపల్ హైస్కూల్‌లో ఏడుగురు ఉపాధ్యాయులకు, ఇన్‌ఛార్జ్ హెచ్ఎం ఎస్.సునీతకు డీఈఓ ఇచ్చిన షోకాజ్ నోటీసుల గురించి ఎస్టీయూ జిల్లా శాఖ పక్షాన డీఈఓతో మాట్లాడిన అనంతరం ఉపాధ్యాయులకు, ఇన్‌ఛార్జ్ హెచ్ఎంకు నోటీసులు నిలుపుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు విడుదల చేయటం పట్ల డీఈఓ సీవీ రేణుకకు ధన్యవాదాలు తెలిపారు.

అడవులను కాపాడుకోవాలి : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : అటవీ ప్రాంతాన్ని కాపాడుకుంటూ, పచ్చదనాన్ని పరిరక్షించి, వర్షాభావ పరిస్థితుల నుంచి కాపాడుకోవచ్చని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అందుకు సంబంధించి ఎన్ని మొక్కలు నాటాలి, వాటి సంరక్షణ ఎలా అనే విషయంపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వినుకొండ అటవీ రేంజ్ పరిధిలోని అధికారులు, సిబ్బందితో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రేంజ్ పరిధిలోని సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. అడవుల అభివృద్ధి, ఆ శాఖ తరపున చేపట్టిన పనులను జీవీకి వివరించారు. ఈ సందర్భంగా జివి మాట్లాడుతూ. అటవీ వనరులు, జీవ వైవిధ్యం విధ్వంసం కాకుండా సంరక్షించాలన్నారు. ఈ సమవేశంలోనే 2013 నుంచి అటవీశాఖలో నియామకాల్లేవని, 60 మంది అసిస్టెంట్ బీట్ అధికారుల పోస్టులు ఉంటే ముగ్గురే ఉన్నారని, బీట్ అధికారులు 30 ఏళ్ల సర్వీస్ చేసినా ప్రమోషన్లు లేవని, ఇళ్ల స్థలాలు కావాలని జీవీకి అటవీశాఖ అధికారులు వివరించారు. వాటిపై ప్రభుత్వంతో మాట్లాడతామని జీవీ అధికారులకు హామీ ఇచ్చారు. అందరు సమష్టిగా పనిచేసి అటవీ సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు.

ముమ్మరంగా పశువైద్య శిబిరాలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో మండలంలో బుధవారం కర్లకుంట, కొత్తపల్లి, మునమాక గ్రామాలలో పశువైద్యశిబిరములు జరిగాయి. కర్లకుంట గ్రామంలో టీడీపీ రాష్ట్ర యువనాయకులు పర్లమూడి వెంకటకిషోర్ ప్రారంభించారు. మండలంలో కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న పశువైద్యశిబిరమును పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామారావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో పశు వైద్య సిబ్బంది, గోపాల మిత్రలు, రైతులు పాల్గొన్నారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ న్యాయవాద సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరంను డాక్టర్ యం వి రెడ్డి కంటి ఆసుపత్రి నరసరావుపేట వారి సౌజన్యంతో వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఎం.మహతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెఎస్ఎం వి నాయుడు, సెక్రెటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ గాలి నాగరాజు, జాయింట్ సెక్రెటరీ ఎలవర్తి శ్రీనివాసరావు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

తహశీల్దార్ సురేష్‌కు అభినందనలు

విశాలాంధ్ర-వినుకొండ : ప్రభుత్వ ఉద్యోగులు సమాజ హితం కోరి పనిచేసినప్పుడు ప్రజా హృదయాలలో నిలిచిపో తారని ఆ కోవకు చెందిన వారే వినుకొండ తహసిల్దార్ సురేష్ నాయక్ అని చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వర్లు అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ నుండి ఉత్తమ తహశీల్దార్ అవార్డును అందుకున్న సురేష్ నాయక్ ను పూలమాలతో చైతన్య స్రవంతి సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ముఖ్యాని రామయ్య, అందరివాడు సద్దాం, గుమ్మడి పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర-ఈపూరు : పాడి రైతుల పెంపకందారులు పశువుల పట్ల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం విడనాడి ఎప్పటికప్పుడు స్థానిక పశువుల ఆసుపత్రిలో వైద్య చికిత్సలు అందిస్తే చక్కటి ఆరోగ్యాన్ని పశువులు పొందుతాయని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని శ్రీనగర్ గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుపోషణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయిస్తోందన్నారు. పశుపోషకులందరూ ఈ శిబిరాల్లో పశువుల జబ్బులకు చికిత్సలు చేయించుకుని ఉచితంగా మందులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి గోగుల సుబ్బయ్య, చామంచి కృష్ణారెడ్డి, బొల్లా రమేష్, నర్రా కిషోర్, నర్రా రమణయ్య, చింత కృష్ణారెడ్డి, పశువైద్య సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు బీఎల్వో అవార్డులు

విశాలాంధ్ర-తాడికొండ : ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించిన అంగన్‌వాడీలకు బీఎల్వో అవార్డులు దక్కాయి. ఈ మేరకు గుంటూరు నగరంలోని కలెక్టరేట్ హాలులో బుధవారం తాడికొండ మండలంలో పనిచేస్తున్న శంషాద్ బేగం, గజలక్ష్మి, సుజాత, మస్తాని, నూర్జహాన్, దేవకరణ, సామ్రాజ్యములను ఘనంగా సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి గంగరాజు, మోహిని కుమార్, సయ్యద్ నల్లా పాల్గొన్నారు.

పెడన కలంకారీ క్లస్టర్ పనులు వేగవంతం చేయాలి – కలెక్టర్ డీకె. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ రెవెన్యూ, పరిశ్రమలు, చేనేత, పెడన మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించి పెడనలో కలంకారీ క్లస్టర్ ఏర్పాటు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ లో భాగంగా పెడనలో కలంకారి క్లస్టర్ ఏర్పాటుకు రెవెన్యూ, టూరిజం, చేనేత, జౌళి మున్సిపల్ ఆధీనంలో ఉండి గుర్తించిన స్థలాలు ఎంఎస్ఎంఈకి బదిలీకి చర్యలు తీసుకోవాలన్నారు. క్లస్టర్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలన్నారు. పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పెడనలో కలంకారీ క్లస్టర్ పనులు వేగంగా జరిగేలా చూడాలని, తద్వారా కార్మికుల ఉపాధికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో 15 వేల మంది పైగా కలంకారీ పరిశ్రమపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతున్నారన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రెసిడెంట్ బి. ప్రసాద్, కార్యదర్శి జంపాల శ్రీను సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, బందర్ ఆర్డీఓ కె.స్వాతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం.ఆర్. వెంకట్రావు, పెడన మున్సిపల్ కమిషనర్ ఎం. గోపాల్‌రావు, పెడన తహసీల్దార్ అనీల్, జిల్లా టూరిజం అధికారి రామ్‌లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వార్డు సచివాలయ జీ.ఓ నెం. 1 ఉపసంహరించుకోవాలి : ఎండీ జానీ

విశాలాంధ్ర-విజయవాడ: గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ జీవో.ఎం.యస్ నెం.1 ను రద్దు చేయాలని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌రాష్ట్ర అధ్యక్షులు ఎండీ జానీ పాషా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు కోరారు. బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వివరాలను వెల్లడిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోతో సచివాలయ ఉద్యోగులలో భయాం దోళన నెలకొందన్నారు. ముఖ్యంగా వివిధ మాతృ శాఖల ద్వారా రిక్రూట్ అయినవాళ్లు ఇప్పుడు మల్టీపర్పస్ స్టాఫ్ అంటే వారు ఏ డిపార్ట్మెంట్ క్రిందికి వస్తారు. వారిపై ఎవరు అజమా యిషి చేస్తారనే విషయంలో చాలా ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో సచివాలయ ఉద్యోగులపై వివిధ డిపార్ట్మెంట్ల ఉన్నతాధి కారులు అజమాయిషీ చేస్తూ చాలా ఇబ్బందులకు గురి చేస్తూన్నారని తెలిపారు. సచివాలయ వ్యవస్థలోని చాలా ముఖ్యమైన సమస్యలు అయినటువంటి జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ మార్పు, నేషనల్ ఇంక్రిమెంట్స్, సర్వీస్ రూల్స్, ప్రమోషన్ ఛానల్స్ వంటి ముఖ్యమైన విషయాలను పరిష్కరించకుండా ఇప్పుడు రేషనలైజేషన్ చేయటం సరికాదని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చర్చించిన మీదట మాత్రమే తుదుపరి నిర్ణయాలు తీసుకొని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

ట్రాఫిక్ పోలీసు సేఫ్టీ జాకెట్స్ విడుదల

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : ప్రపంచ కేన్సర్ డే (ఫిబ్రవరి4) సందర్భంగా మణిపాల్ హాస్పిటల్, విజయ వాడ వారు ట్రాఫిక్ పోలీసు శాఖ కోసం ప్రత్యేకంగా రూపొందించిన సేఫ్టీ జాకెట్స్‌ను ఈ రోజు సాయంత్రం నగర పోలీసు కమిషనరేట్ లో కమిష నర్ ఎస్. వి. రాజశేఖర్ బాబు, అడిషనల్ డి సీపీ-ట్రాఫిక్ జోన్‌ఎవిఎల్ ప్రసన్న కుమార్, మణిపాల్ హాస్పిటల్ క్లస్టర్ డైరెక్టర్ డా.కంటిపూడి సుధాకర్ విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఆంకాలజిస్ట్ డా.జి.కృష్ణారెడ్డిపాల్గొన్నారు. ప్రత్యేకతతో ఐక్యత అనే నినాదం తో నిర్వహించనున్న క్యాన్సర్ డే పోస్టర్‌ను కమిషనర్ మణిపాల్ హాస్పిటల్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. వినూత్న రీతిలో కేన్సర్‌డేని నిర్వహించనున్న సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్ర మంత్రులు దావోస్‌లో పారిశ్రామిక వేత్తల సదస్సు లో పాల్గొని దృష్టిని ఆకర్షించి రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులు తీసుకొచ్చారని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ కొల్లు రవీంద్ర అన్నారు.నగరంలోని రహదారులు, భవనాలు అతిథిగృహంలో పెనమలూరు, పెడన నియోజకవర్గాల శాసన సభ్యులు బోడే ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్ లతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేం దుకు సానుకూల మైన పరిస్థితులు కల్పించడంతో పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్రంవైపు పరుగులు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా దాదాపు ఆరు డిగ్రీల చలిని సైతం లెక్కచేయకుండా ముఖ్యమంత్రి రాష్ట్రం అభివృద్ధిలో ముందకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు రాష్ట్రానికి దాదాపు 6లక్షల 36 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. పునరుత్పాదక శక్తి స్టీల్, ఐటి తదితర రంగాల్లో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతుందని, ప్రపంచంలో ఐటి రంగంలో తెలుగువారిని నిలబెట్టి ప్రత్యేక గుర్తింపును తెచ్చిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురా వడంలో ఏపీ ముఖ్యమంత్రి తీవ్ర కృషి చేస్తున్నారని తెలంగాణా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించా రన్నారు. ప్రతివక్ష నాయకుల విమర్శలు ఇందుకు తగవన్నారు. రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులు రావడంతో పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, తద్వారా యువతకు ఉద్యోగావ కాశాలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయ న్నారు. ఇటీవల దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నంలో రూ.1.85 వేల కోట్లు పెట్టుబడులతో ఎన్ డి పి సి ఎల్, నక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్క్, నెల్లూరు జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్, పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం చేసిన సంఘటనలను మంత్రి గుర్తు చేశారు. మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి నారా లోకేష్, ఆర్సెల్లార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ కంపెనీ ప్రతినిదులతో మాట్లాడి లక్షా 46 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చిన సందర్భాన్ని గుర్తు చేశారు. టిసిఎస్, బిపిసిఎల్, రిలయన్స్, గ్రీన్‌కో పీపుల్ టెక్ వంటి కంపెనీలతో అవగాహన ఒప్పందాలు పూర్తయ్యా యని, పనులను ప్రారంభించేందుకు వారు సిద్దమై నట్లు తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో అనుమతులు వెంటనే మంజూరు చేయడం, మౌలిక వసతులు కల్పించడం వంటి పనులను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేస్తోంద న్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఏరాష్ట్రంలో ఇవ్వనంతగా రూ. 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామని, ఇళ్ల నిర్మాణాల పథకాన్ని వేగవంతం చేసి పూర్తి చేయగలుగుతు ఉన్నామన్నారు. చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రాబోయే జూన్ నాటికి తల్లి వందనం పథకం కింద ప్రతి తల్లి ఖాతాకు 15 వేల రూపాయలు జమ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దమైనట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు కొనకళ్ల బుల్లయ్య, కుంచె నాని, పంతం గజేంద్ర, గ్రంథా లయ మాజీ చైర్మన్ గొర్రిపాటి గోపీచందు, మాజీ జడ్పీటీసీ లంకె నారాయణప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పాల్గొన్నారు.

ఏసీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

ఆల్ ట్రేడ్ యూనియన్ రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వమే ఏసీసీ కార్మికుల సమస్యను చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురం ఏసీసీ కార్మికుల ట్రేడ్ యూనియన్ కార్యాలయం వద్ద, ఏసీసీ కార్మిక పోరాట సాధన కన్వీనర్ కూరపాటి స్టీవెన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల కాశయ్య, సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఐఎన్‌టీయూసీ నాయకులు దర్శనపు శామ్యూల్, ఏఐఎఫ్‌టుయూ నాయకులు కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నారా లోకేష్ ఏసీసీ కార్మికుల సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం మంత్రి నారా లోకేష్ ఏసీసీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏసీసీ కార్మిక పోరాట సాధన కన్వీనర్ కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ కోర్టు తీర్పు ప్రకారం ఏసీసీ ఆస్తులను పాడుకున్నారో వాళ్లే ఏసీసీ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఫిబ్రవరి 16వ తేదీ ఆల్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులతో సభను ఏర్పాటు చేసి, పోరాటం ఉదృతం చేస్తామని స్టీవెన్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య పాల్గొన్నారు. దీక్షలలో సుబ్బారావు, సాంబయ్య, యెహొషువ, సాల్మన్ రాజు, కృష్ణ కూర్చున్నారు. ఈ దీక్షలకు సంఘీభావంగా కె.ఆదినారాయణ, బి.అంకయ్య, ఆశీర్వాదం, నాగేశ్వరరావు, సూర్య ప్రకాష్, పిచ్చయ్య, రమాదేవి, శారద, శారమ్మ, వేముల లక్ష్మి, ఇమాంబి, గురవయ్య, దుర్గభవాని, శివమ్మ, నవనీతం శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో తహసీల్దార్ జాహ్నవి

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల తహసీల్దార్ పి.జాహ్నవి కౌలు రైతు నుండి రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు అకస్మిక దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బుధవారం సాయంత్రం పక్కా ప్రణాళికతో కంచికచర్ల చేరుకున్న ఏసీబీ బృందం ఈ దాడులు నిర్వహించారు. విజయవాడ రేంజ్ ఏసీబీ ఇన్చార్జి డి ఎస్ పి ఎం. కిషోర్ కుమార్ తోపాటు ఇరువురు సీఐలు ఈ దాడులలో పాల్గొన్నారు. ఈ దాడులకు సంబంధించి ఏసీబీ డీఎస్పీ ఎం.కిషోర్ కుమార్ బుధవారం రాత్రి విలేకరులతో మాట్లాడుతూ కంచికచర్ల మండలం పరిటాల గ్రామానికి చెందిన కౌలు రైతు మాగంటి కోటేశ్వరరావు నుండి రూ.30 వేలు లంచం తీసుకుంటూ తహసీల్దార్ జాహ్నవిని వల పన్ని పట్టుకున్నారు. కోటేశ్వరావు తన భూమి యజమానికి సంబంధించిన పొలంకు 1 బి అడంగల్‌లో పేరు నమోదుచేసి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేసేందుకు గాను తహసీల్దార్ జాహ్నవి లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. అయితే ఈ విషయంపై అంత ఇచ్చుకోలేనని చెప్పడం తో చివరకు రూ.30 వేలకు బేరం కుదిరింది. ఈ నేపథ్యంలో కౌలు రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ డీఎస్పీ కిషోర్ కుమార్ ఈ విషయంపై నిఘాపెట్టి బాధిత రైతు కోటేశ్వరరావు తహసీల్దార్‌కు లంచమిస్తుండగా దాడులు నిర్వహించి, లంచమిస్తున్న సొమ్ము రూ.30 వేలతో సహా తహసీల్దార్ జాహ్నవిని, కంచికచర్ల వీఆర్ ఓ రామారావును అదుపులో తీసుకున్నారు. లంచం తీసుకుంటూ ఉండగా పట్టుబడిన వీఆర్వో, తహసీల్దారులను జ్యూడిషల్ రిమాండ్ నిమిత్తం హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పనులు నిమిత్తం వచ్చేవారి నుండి లంచం అడిగితే ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని తెలిపారు.ఈ దాడుల్లో ఏసీబీ సీఐ జీవీవి సత్యనారాయణ, సీఐ సురేష్ బాబులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం



విశాలాంధ్ర-గన్నవరం:జిల్లా ఉపాధి కల్పన ఉత్తమ అధికారిగా రెండో సారి అవార్డు పొందిన దేవరపల్లి విక్టర్ బాబు, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులుగా ఉత్తమ అవార్డు పొందిన ఎలీషా దేవ సహాయంలను ఎంఎఫ్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. విభిన్న రంగాల్లో వారిద్దరూ చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి జిల్లాస్థాయిలో అవార్డులు ఇవ్వడం శుభ పరిణామం అని ఎం.ఇ. ఎఫ్ గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు దేవరపల్లి ఏసుబాబు అన్నారు. ఎమ్మార్పీ ఎస్ ఇంచార్జ్ మందా వేణు బాబు, తిరివీధి కృష్ణ బాబు, పాల్గొన్నారు.

కొండ ప్రాంత ప్రజల క్షేమం ముఖ్యం

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com,

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015,తమిళనాడు, ఇండియా

ప్రాంతీయ కార్యాలయం: డోర్ నం.54-20-10/1ఎ, ప్లాట్ నం.43, 3వ అంతస్తు, గురునానక్‌కాలనీ, మెయిన్‌రోడ్డు, ఎస్‌బీఐ బ్యాంక్‌ఎదుట, విజయవాడ-520008

డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు ఈ కింద వివరించినట్లుగా మీ యొక్క స్థిర ఆస్తి(లు)ని తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సౌకర్యం(లు)పై హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి హోమ్‌లోన్/లోన్ వినియోగించుకున్నారు. ఈ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనారు; మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందుచేత ప్రత్యామ్నాయ సర్వీసుగా ఈ నోటీసులోని అంశాలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 నిబంధన 3(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇచ్చుట ప్రచురించబడుచున్నవి. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, మొత్తం బకాయిలు, సెక్షన్ 13 (2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం మొదలైన వాటి వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి :

వ. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నం.	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం
1	1. శ్రీ చంటి బిరుదు ... రుణగ్రహీత, 2. శ్రీమతి నాగేంద్రం బిరుదు ... సహ రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం:6-233, పౌల్ట్రీ ఫారం దగ్గర, ఎస్‌సి కాలనీ, ఎడ్లపాడు, తిమ్మాపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522233. రుణఖాతా సంఖ్య: No: AP-VWD-VJDA-A000000631.	05.12.2024	16-01-2025 & తేదీ :09.01.2025 నాటికి వడ్డీతో పాటు రూ.4,94,569/- (నాలుగు లక్షల తొంభైనాలుగు వేల ఐదువందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: షెడ్యూల్: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్‌ఆర్‌ఓ చిలకలూరిపేట, ఎడ్లపాడు మండలం,తిమ్మాపురం గ్రామ పంచాయతీ ప్రాంతం, తిమ్మాపురం గ్రామం, సర్వే నెం. 310/%రా%, డోర్ నెం. 6-233, అసెస్‌మెంట్ నెం. 1271, 52.986 చదరపు గజాలు లేదా 44.296 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అన్ని అనుభవ హక్కులతో పాటు 468 చదరపు అడుగుల ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ మరియు 30 చదరపు అడుగుల ఎ.సి.సి భవనం మరియు భూమి మొత్తంగా. సరిహద్దులు:- తూర్పు: బిరుదు బాబు రావుకు చెందినది స్థలం- 27.3 అడుగులు, దక్షిణం: బిరుదు రవికి చెందిన ఇల్లు - 17.6 అడుగులు, పశ్చిమం: బిరుదు రాంబాబుకు చెందిన ఇల్లు- 27.3 అడుగులు, ఉత్తరం: రోడ్డు - 17.6 అడుగులు. రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ నెం.14137/2022, తేదీ: 22.11.2022, ఎస్‌ఆర్‌ఓ చిలకలూరిపేట.		
2	1.శ్రీ హిస్సా రాజు లంకే... రుణగ్రహీత, 2. శ్రీ శ్రీనివాసరావు లంకే... సహ రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం: 6-24, ఆదేపల్లి బజార్, ఇబ్రహీంపట్నం, ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521456 రుణఖాతా సంఖ్య: AP-VWD-VJDA-A000000657.	05.12.2024	16-01-2025 & తేదీ :09.01.2025 నాటికి వడ్డీతో పాటు రూ.23,49,092/- -(ఇరవై మూడు లక్షల నలభై తొమ్మిదివేల తొంభై రెండు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: షెడ్యూల్ ఎ: ఎన్‌టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ ఆఫీస్, కొండపల్లి మున్సిపల్ ప్రాంతం, ఇబ్రహీంపట్నం గ్రామం, ఆర్‌ఎస్. నం. 232/1, "స్వర్ణ ప్యాలెస్" అపార్ట్‌మెంట్‌తో కూడిన 1498.72 చదరపు గజాలు లేదా 1253.12 చదరపు మీటర్ల స్థలం సరిహద్దులు: - తూర్పు: వివిపిఎస్ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పుప్పాల శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి, ఉత్తరం: పంచాయతీ రోడ్డు. ఈ సరిహద్దుల నడుమ "స్వర్ణ ప్యాలెస్" అపార్ట్‌మెంట్‌తో 1498.72 చదరపు గజాలు లేదా 1253.12 చదరపు మీటర్ల విస్తీర్ణపు స్థలం. షెడ్యూల్ బి: ఉమ్మడి ప్రాంతం మరియు పార్కింగ్ ఏరియా మరియు అన్ని వస్తువులతో సహా 960 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియాతో పాత అసెస్‌మెంట్ నెం.4683, కొత్త అసెస్‌మెంట్ నెం. 915, పాత డోర్ నంబర్ 4-43, కొత్త డోర్ నంబర్ 7-183 కలిగిన ' "స్వర్ణ ప్యాలెస్" ఓ బ్లాకు యొక్క రెండవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నం.305తోపాటు 1498.72 చదరపు గజాల విస్తీర్ణం నుండి 27 చదరపు గజాలు లేదా 22.57 చదరపు మీటర్ల అవిభాజ్య మరియు అనిర్దిష్ట భూమి వాటా. సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి కారిడార్.		
3	1.శ్రీ శివ నాగవీర వెంకట గోపీకృష్ణ గోళాకారం... రుణగ్రహీత, 2. శ్రీ వీర సాయితేజ గోళాకారం... సహ రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం: 58-1-22, వీరపనేని ప్లాజా వెనుక పక్క, పటమట, వెంకటేశ్వరపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010. రుణఖాతా సంఖ్య: No: AP-VWD-VJDA-A000000352 & CO/CPC/CPOF/A000001386.	05.12.2024	16-01-2025 & తేదీ :09.01.2025 నాటికి వడ్డీతో పాటు రూ.19,31,019/- - (పంతొమ్మిది లక్షల ముప్పై ఒక్కవేల పంతొమ్మిది రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: షెడ్యూల్ ఎ: కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట, ఆర్.ఎస్.నం.113/10, మున్సిపల్ వార్డ్ నం.32/6, అసెస్‌మెంట్ నం.35362, తదుపరి అసెస్‌మెంట్ నం.274385, డోర్.నం.58-1-22/1, కొత్త అసెస్‌మెంట్ నం.1073138175లో అన్ని అనుభవ హక్కులతో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనం మరియు ఏసిసి షెడ్ మొదటి అంతస్తుతో పాటు 97.0 చదరపు గజాలు లేదా 81.104 చదరపు మీటర్ల విస్తీర్ణపు స్థలం. హద్దులు: తూర్పు: కొంత విస్తీర్ణం తులిమిల్లి తిరుపతయ్య మరియు ఇతరుల ఆస్తి మరియు కొంత విస్తీర్ణం ఉమ్మడి బజార్, దక్షిణం: తోట రాఘవయ్యకు చెందిన ఆస్తి, పడమర: గోళాకారం నాగేశ్వరమ్మ ఆస్తి, ఉత్తరం: కడియం అన్నపూర్ణమ్మ ఆస్తి.		
4	1.శ్రీ సుబ్బారావు కనపర్తి... రుణగ్రహీత, 2. శ్రీమతి ప్రమీల కనపర్తి ... సహ రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం: 11-143, కోనేటిపురం వీధి, అంకమ్మతల్లి గుడి, కొలకలూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522307. రుణఖాతా సంఖ్య: No: AP-VWD-VJDA-A000000578 & CO/CPC/CPOF/A000003894.	05.12.2024	16-01-2025 & తేదీ :09.01.2025 నాటికి వడ్డీతో పాటు రూ. 29,14,645/- (ఇరవై తొమ్మిది లక్షల పధ్నాలుగు వేల ఆరువందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: గుంటూరు జిల్లా, దుగ్గిరాల ఉపజిల్లా, కొలకలూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, కొలకలూరు గ్రామం, డి.నెం. 869-2, బ్లాక్ నెం. 15, డోర్‌నెం. 11-168, పాత అసెస్‌మెంట్ నెం. 1880, కొత్త అసెస్‌మెంట్ నెం. 2168 లో ఆర్‌సిసి దాబా ఇల్లుతో ఉన్న 383 చదరపు గజాలు లేదా 320.23 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఉన్న స్థలం. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్ - 32 అడుగులు, దక్షిణం: పొన్నెకంటి మంజుల ఆస్తి మరియు ఈ ఆస్తి మధ్య గోడ పారు స్థలం - 106 అడుగులు, పశ్చిమం: డి.నెం. 868 యొక్క భూమి - 33 అడుగులు, ఉత్తరం: బి.జె.ఆర్.ఆర్ జూనియర్ కళాశాల - 106 అడుగులు.		
5	1.శ్రీ వెంకటేశ్వరరావు దొడ్డిపట్ల ... రుణగ్రహీత, 2. శ్రీమతి వరలక్ష్మి దొడ్డిపట్ల ... సహ రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం: 1-248-10, పెడన, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521366 రుణఖాతా సంఖ్య: AP-VWD-VJDA-A000000402 & CO/CPC/CPOF/A000004047.	05.12.2024	16-01-2025 & తేదీ :09.01.2025 నాటికి వడ్డీతో పాటు రూ. 39,40,837/-(ముప్పైతొమ్మిది లక్షల నలభైవేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: కృష్ణాజిల్లా, పెడన సబ్ జిల్లా, పెడన గ్రామం, పెడన మున్సిపల్ ఏరియా, ఆర్.ఎస్.నం. 564/1లో అసెస్‌మెంట్ సం.1072005533, డోర్ సం.1/248-1-10 ఆధారంగా ఉన్న ఆర్‌సిసి భవనంతోపాటు 133 1/2 చదరపు గజాలు లేదా 112.14 చదరపు మీటర్ల స్థల విస్తీర్ణం. సరిహద్దులు:తూర్పు: జాయింట్ పాసేజ్ - 32.04 అడుగులు, దక్షిణం: కొల్లు వీర నాగేశ్వరరావు కాంపౌండ్ వాల్ - 36.00 అడుగులు, పశ్చిమం: దొడ్డిపట్ల వెంకటేశ్వరరావు కు చెందిన 18 అడుగులు వెడల్పు ఇంటి ఆస్తి మరియు 16.5 అడుగుల వెడల్పు తమ్మన నాగేశ్వరరావు గోడ - 34.05 అడుగులు, ఉత్తరం: విస్సంశెట్టి సత్య రాఘవరావు ఆస్తి - 36.00 అడుగులు.		
6	1.శ్రీమతి వెంకటేశ్వరమ్మ వీర్ల ... రుణగ్రహీత, 2. శ్రీ వీర్ల రంగారావు... సహ రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం: 6-258, గోరంట్ల, శ్రీ అపార్ట్‌మెంట్ లైన్, రూరల్, గోరంట్ల గ్రామం, గుంటూరు తూర్పు మండలం, గుంటూరు జిల్లా-522034. రుణఖాతా సంఖ్య: AP-GNT- GNTR-A000000093 & CO/CPC/CPOF/A00000388.	05.12.2024	09-01-2025 & తేదీ :20.12.2024 నాటికి వడ్డీతో పాటు రూ. 28,98,903/-(ఇరవై ఎనిమిది లక్షల తొంభై ఎనిమిది వేల తొమ్మిది వందల మూడు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: ఐటెమ్ నం.1 (7136/1999) గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, ప్రస్తుతం కోరెటిపాడు ఉప జిల్లాలో ఉంది, గోరంట్ల గ్రామ పంచాయతీ ప్రాంతం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గోరంట్ల గ్రామం, గోరంట్ల గ్రామకంతం, బ్లాక్ నెం.6,. తేదీ 05.05.2018న గుంటూరు తహశీల్దార్ జారీ చేసిన ఎఫ్ఎల్ఆర్ నంబర్ 178/2018 ఎండార్స్‌మెంట్ ప్రకారం, గోరంట్ల గ్రామం, డి.నెం. 31/సిలో, 97 చదరపు గజాలు లేదా 81.10 చదరపు మీటర్ల స్థలం, డోర్ నం.: 126-6-705, అసెస్‌మెంట్ నంబర్:1021194142 కలిగిన ఆర్‌సిసి భవనం. దగ్గరి డోర్ నం.6-253. సరిహద్దులు: తూర్పు: బజార్, దక్షిణం: వీర్ల రంగారావుకు చెందిన ఆస్తి, (ఐటెమ్ నం.2), పశ్చిమం: గుణకాల నాగయ్య ఇతరులకు విక్రయించిన స్థలం, ఉత్తరం: గొల్ల తిరుపతయ్యకు చెందిన ఆస్తి, పైన పేర్కొన్న సరిహద్దులలో 97 చదరపు గజాలు లేదా ఆర్‌సిసి భవనంతో 81.0 చదరపు మీటర్ల స్థలం. ఐటెమ్ నెం. 2 (7130/1999) గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, ప్రస్తుతం కోరెటిపాడు ఉప జిల్లాలో ఉంది, గోరంట్ల గ్రామ పంచాయతీ ప్రాంతం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గోరంట్ల గ్రామం, గోరంట్ల గ్రామకంతం, బ్లాక్ నెం.6,. తేదీ 05.05.2018న గుంటూరు తహశీల్దార్ జారీ చేసిన ఎఫ్ఎల్ఆర్ నంబర్ 178/2018 ఎండార్స్‌మెంట్ ప్రకారం, గోరంట్ల గ్రామం, డి.నెం. 31/సిలో డోర్ సం.126-6-705, అసెస్‌మెంట్ సం.1021194142 ఆధారంగా ఆర్‌సిసి భవనంతో పాటు 97 చదరపు గజాలు లేదా 81.10 చదరపు మీటర్ల స్థలం. దగ్గరి డోర్ నం.6-253. సరిహద్దులు: తూర్పు: బజార్, దక్షిణం: గోళ్ల నాగేశ్వరరావుకు చెందిన ఆస్తి, పశ్చిమం: గుణకాల నాగయ్య ఇతరులకు విక్రయించిన స్థలం, ఉత్తరం: వెంకటేశ్వరమ్మ @ వెంకటరమణ (ఐటెమ్ నం.1)కు చెందిన ఆస్తి, పైన పేర్కొన్న సరిహద్దులలో 97 చదరపు గజాలు లేదా ఆర్‌సిసి భవనంతో 81.0 చదరపు మీటర్ల స్థలం. మొత్తం ఐటెం నెం. 1 మరియు ఐటెమ్ నం.2లో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన ఆర్‌సిసి భవనంతో 194 చదరపు గజాలు లేదా 162.20 చదరపు మీటర్ల స్థలం.		
7	1.శ్రీ సంతోష్ కుమార్ దాసరి... రుణగ్రహీత, 2. శ్రీమతి శాంతిప్రియ చిట్టి....సహ రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. ఫ్లాట్ నం: 203, 2వ అంతస్తు, జెన్‌క్లేవ్, రాజీవ్‌నగర్, అర్బన్ విజయవాడ, ఆంధ్రప్రదేశ్ -520015. రుణఖాతా సంఖ్య: AP/VWD/BENZ/A000000705&CO/CPC/CPOF/A000003883.	05.12.2024	16-01-2025 & తేదీ :09.01.2025 నాటికి వడ్డీతో పాటు రూ.29,99,744/-(ఇరవై తొమ్మిది లక్షల తొంభై తొమ్మిది వేల ఏడువందల నలభైనాలుగు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: షెడ్యూల్ ఎ: ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ సబ్ డిస్ట్రిక్ట్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, విజయవాడ, పాయకాపురం, విద్యాసాగర్ ఉద్యోగి నగర్, సి కాలనీ, ఆర్.ఎస్.నం. 34/1, 36/1, ప్లాట్ నం. 44, వీఎల్‌టీ అసెస్‌మెంట్ నం. 1073236367, 300 చదరపు గజాలు లేదా 250.83 చదరపు మీటర్ల విస్తీర్ణంలో "జెన్ ఎన్‌క్లేవ్"తో కూడిన స్థలం. అపార్ట్‌మెంట్ సరిహద్దులు: తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్డు-45 అడుగులు, దక్షిణం: ప్లాట్ నం. 43-60 అ॥లు, పశ్చిమం: ప్లాట్ నం. 39-45 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నం. 45-60 అ॥లు. ఈ సరిహద్దులలో "జెన్ ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్‌తో 300 చదరపు గజాలు లేదా 250.83 చదరపు మీటర్ల స్థలం. షెడ్యూల్ బి: 780 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియా మరియు 100 చ॥అ॥ల ఉమ్మడి ప్రదేశం మరియు 100 చ॥అ॥ల బాల్కనీ ఏరియా మరియు 100 చ॥అ॥ల కారు పార్కింగ్ మరియు అన్ని సంబంధిత వస్తువులతో "జెన్ ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్‌నం.101 ఆధారంగా ఉన్న ఒక ఫ్లాట్‌తో పాటు 300 చదరపు గజాల మొత్తం స్థలం నుండి 33.0 చదరపు గజాలు లేదా 27.59 చదరపు మీటర్ల విస్తీర్ణపు కొలతతో అవిభాజ్య మరియు అనిర్దిష్ట వాటాస్థలం. సరిహద్దులు: తూర్పు: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నం. 102 మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి లిఫ్ట్, కారిడార్ మరియు మెట్లు.		

చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో మొత్తం బాకీ చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లుకు సూచించడమైనది. విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన ప్రస్తావించిన 13 (2) సెక్షన్ కింద జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 30.01.2025, ప్రదేశము: విజయవాడ

సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కొంత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల క్షేమం ఎంతో ముఖ్యమైనదని ఈ ప్రాంత ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనివ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక మొగల్‌రాజ పురం, క్రీస్తురాజ పురం, చిట్టినగర్, ప్రాంతాల్లో కమిషనర్ బుధవారం పర్యటించి ఆయా సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలోని కొండ ప్రాంతాల ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు నివసిస్తున్న కొండ ప్రాంతాల్లో గల కొండలను జియాలజిస్టులతో ప్రత్యేకమైన పరీక్షలు చేయించి వాటి నివేదికలను తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం చిట్టినగర్‌లోని స్వరంగం నుంచి కారుతున్న నీటి సమస్యను అరికట్టే విధంగా ప్రణాళికను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో సీపీ ప్రసాద్, సీఈ శ్రీనాథ్‌రెడ్డి, ఇన్‌ఛార్జ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ సామ్రాజ్యం పాల్గొ న్నారు. జనవరి 31 కల్లా ఇళ్ళ రిజిస్ట్రేషన్ చేయించుకోండి నగరపాలక సంస్థ జారీ చేసిన పట్టాలను గజం కేవలం రూ.100కే రిజిస్ట్రేషన్ చేసుకునేం దుకు జనవరి 31 ఆఖరు తేది అని ఈలోపు రిసిస్ట్రేషన్లు పూర్తి చేసుకో వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం తెలిపారు. పాయకాపురం, కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతాల్లో నగరపాలక సంస్థ కేటాయించిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేయటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

హెల్మెట్ తప్పనిసరి

జిల్లా రవాణాశాఖాధికారి బివిఎస్. నాయక్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జాతీయ రహదారి మాసోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ. జిల్లా ఎస్పీ ఆర్. గంగాదర రావు ఆదేశాలతో హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేయడంపై మహిళా పోలీసుల తో ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్రాన్స్పోర్ట్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ వి. శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ర్యాలీలో మచిలీపట్నం టౌన్ సర్కిల్ మహిళా పోలీసులు, శక్తి టీమ్స్, స్పెషల్ పార్టీ మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. బైక్ ర్యాలీ బందరుకోనేరు సెంటర్ నుండి ప్రారంభమై లక్ష్మీ టాకీస్ సెంటర్, పరాసుపేట, కోటవారి తుళ్ళ సెంటర్ మీదుగా తిరిగి కోనేరు సెంటర్ వద్ద ముగిసింది. కార్యక్రమంలో టౌన్, ట్రాఫిక్ ఎస్ఐలు, ఇన్చార్జ్ డిటిఓ శ్రీనివాస్ నాయక్, ఎంవిఐ. సిద్దిక్, ఎఎంవీఐ సోనీప్రియ పాల్గొన్నారు.

సప్తగిరి గ్రామీణ బ్యాంక్

గొల్లపూడి బ్రాంచి, యన్‌టిఆర్ జిల్లా.

స్వాధీనతా ప్రకటన (for Immovable property)

[Appendix IV under the SARFAESI Act 2002 – Rule-8 (1)]

స్వగృహ లోన్ ప్రయారిటీ అకౌంట్ నెం - 50014638707 తేది: 10/04/2017

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) రూలు 8 మరియు 9వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మా గొల్లపూడి బ్రాంచి ఋణం యొక్క బకాయి **రూ.14,03,836/- (అక్షరాల పద్నాలుగులక్షల మూడువేల ఎనిమిదివందల ముప్పైఆరు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి చెల్లించవలసిన వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీత మరియు తనఖాదారు 1. శ్రీ సంగెపు వెంకటరామయ్య తండ్రి నరసింహారావు,** డి.నెం.8-72, ఫ్లాట్ నెం.జియఫ్-3, ఉమాకిరణ్ రెసిడెన్సీ-1, గొల్లపూడి, విజయవాడ రూరల్ (ఋణగ్రహీత), **2. శ్రీమతి సంగెపు నాగమణి, భర్త: వెంకటరామయ్య,** డి.నెం.8-72, ఫ్లాట్ నెం.జియఫ్-3, ఉమాకిరణ్ రెసిడెన్సీ-1, గొల్లపూడి, విజయవాడ రూరల్ (హామీదారు) వీరిని కోరుతూ **ది:23-09-2024** వ తేదీన డిమాండు నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత / తనఖాదారు / హామీదారు చెల్లించిన మొత్తము రూ. 0/-

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత/ తనఖాదారు/ హామీదారు విఫలమైనందున సదరు రూల్ 8 మరియు 9తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్థిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **జనవరి 28, 2025**న సింబాలిక్ స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు / తనఖాదారుకు / హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి సప్తగిరి గ్రామీణ బ్యాంక్, గొల్లపూడి బ్రాంచి యొక్క మొత్తం బకాయి **ది.27-01-2025** నాటికి **రూ.14,38,298/- (అక్షరాల పద్నాలుగులక్షల ముప్పైఎనిమిదివేల రెండువందల తొంబైఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు **ది.27-01-2025** నుండి చెల్లించవలసిన తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు/తనఖాదారుకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరములు

తనఖా పెట్టబడిన ఆస్థుల వివరాలు దిగువ పేర్కొనబడినవి

జిల్లా	కృష్ణా జిల్లా, ఇప్పుడు ఎన్‌టిఆర్ జిల్లా
సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా	
మండలం	విజయవాడ రూరల్
గ్రామం	గొల్లపూడి
ఆస్తి స్వభావం	డి.నం.8-72, ఉమాకిరణ్ రెసిడెన్సీ-1లోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.జిఎఫ్-3, 606 చ.అ. ఫ్లింత్ ఏరియా, 120 చ.అ. కామన్ ఏరియా, 20 చ.అ. టూ వీలర్ పార్కింగ్ ఏరియా.
సర్వే నం. & డి.నం.	ఆర్ఎస్ నం.539/1, అసెస్‌మెంట్ నం.7137
సైట్ కొలతలు	**విస్తీర్ణం: 384.66 చ.గ.ల మొత్తంలో 25.00 చ.గజాల అవిభాజ్యవాటా (1వ ప్రతి, ఆర్ఎస్ నం. 539/1లోని 329.46 చ.గ.ల విస్తీర్ణం గల ఇంటి స్థలం & 2వ ప్రతి: ఆర్ఎస్ నం.539/1లోని 55.20 చ.గ.ల విస్తీర్ణం గల దారి స్థలం**
సరిహద్దులు **ఐటం నం.1, 1వ ప్రతి** :	ఆర్ఎస్ నం.539/1, 329.46 చ.గ.ల ఇంటి సైట్
తూర్పు :	వీరంకి గోవిందరావు మరియు పొగుల గురవయ్య ఆస్తి
దక్షిణం :	సింగమహంతి జగన్మోహనకృష్ణ కుమార్ ఆస్తి
పశ్చిమం:	కొంత విస్తీర్ణం ఐటం నం.2 ఆస్తి మరియు కొంత విస్తీర్ణం కామేపల్లి లక్ష్మయ్య, సాంబశివరావు మరియు వెంకట్రావు ఆస్తి
ఉత్తరం :	అలపాటి తిరుపతయ్య, అలపాటి పెద్ద శేషయ్య ఆస్తి, కొంత విస్తీర్ణం
2వ ప్రతి :	ఆర్ఎస్ నం.539/1, 55.20 చ.గ.ల దారి స్థలం
తూర్పు :	ఐటం నం.1 ఆస్తి
దక్షిణం :	పిల్లుట్ల రాఘవులు ఆస్తి
పశ్చిమం:	పంచాయితీ బజారు
ఉత్తరం :	కామేపల్లి రామారావు ఆస్తి
ఐటం నం.2 ఫ్లాట్ కొలతలు :	ఉమాకిరణ్ రెసిడెన్సీ-1లోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.జిఎఫ్-3, 606 చ.అ. ఫ్లింత్ ఏరియా, 120 చ.అ. కామన్ ఏరియా, 20 చ.అ. టూ వీలర్ పార్కింగ్ ఏరియా
తూర్పు :	కారిడార్ మరియు మెట్లు
దక్షిణం :	పార్కింగ్
పశ్చిమం:	కామేపల్లి లక్ష్మయ్య, సాంబశివరావు మరియు వెంకట్రావు ఆస్తి
ఉత్తరం :	అలపాటి తిరుపతయ్య, అలపాటి పెదశేషయ్య ఆస్తి
తనఖాదారు పేరు	శ్రీ సంగెపు వెంకటరామయ్య

ప్రదేశం : గొల్లపూడి

తేది : 28-01-2025

అధీకృత అధికారి

సప్తగిరి గ్రామీణ బ్యాంక్

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వ మండలంకూచిపూడి లో శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళాపీఠం వెనక పంటకాలవకట్టపై గల పూరిల్లు బుధవారం అగ్ని ప్రమా దానికి గురైంది. పంతగాని శివ య్యకు చెందిన ఇల్లు దగ్ధమవగా అగ్నిప్రమాదానికి కారణాలు తెలియ రాలేదు. పరిసర వాసులు స్పందించి మంటలను సకాలంలో అదుపు చేశారు.

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఆదేశాల మేరకు గన్నవరం డీఎస్పీ సిహెచ్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, కంకిపాడు ఎస్ఐ సందీప్, అడిష నల్ ఎస్పీ తాతాచార్యులు, ఉయ్యూరు రూరల్ ఎస్సై సురేష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బైక్ ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ ర్యాలీ కంకిపాడు సెంటర్ నుండి అయానా ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. మహిళలు, పోలీసులు ద్విచక్రవాహనాలతో పాల్గొని ప్రజలకు ట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం ఎందుకు అవసరమో స్పష్టంగా తెలియజేశారు. అనవసర ప్రమాదాలు జరుగకుండా ప్రజలు క్రమశిక్షణతో రోడ్లపై నడవాలని సూచించారు. కంకిపాడు పోలీస్ సిబ్బంది, మహిళలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

విజయ డైరీ లబ్ధిదారునికి ఇన్సూరెన్స్ అందజేత

విశాలాంధ్ర-గుడూరు : గూడూరు మండలం, మల్లవోలు గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఈడే కృష్ణ కుమారి విజయ డైరీకి పాలు పోస్తుండడంతో పాటు ఇన్సూరెన్స్ కలిగి ఉండడంతో నామిని అయిన ఆమె భర్త ఈడే సాంబయ్యకు ఇన్సూరెన్స్ రూ.50 వేలు చెక్కును జిల్లా మిల్క్ డైరెక్టర్ అర్జ నగేష్, డీసీ చైర్మన్ పోతన స్వామి అందజేశారు. పాడి రైతులందరూ విజయ డైరీలో పాలు పోసి డైరీ వారు అందించే సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గోపి నాగబాబు, బత్తిన వీరబాబు, కూనపరెడ్డి పాండు రంగారావు, విజయ డైరీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

కలెక్టర్ డీకే. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇంటర్మీడియట్ థియరీ ఎగ్జామ్స్ మార్చి 1 నుండి ప్రారంభం కానున్నవని, 20వ తేదీ వరకు జరుగుతాయని పరిక్షా సమయం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఎయిడెడ్, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, రెసిడెన్షియల్ కళాశాలలు 55, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 114 మొత్తం 169 కళాశాలలున్నా యని, జనరల్ ఒకేషనల్ కోర్సు ల్లో మొత్తం మొదటి సంవత్సరం 24,557 మంది, రెండవ సంవత్సరం 20,873 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలో 63 థియరీ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, పరీక్షలు ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. ప్రశ్నా పత్రాలు లీకేజికాకుండా తగిన భద్రతతో డిస్ట్రిక్ట్ స్ట్రాంగ్ రూంలో భద్రపరచాలని, అక్కడి నుంచి వివిధ పోలీస్ స్టేషన్లకు, అక్కడినుండి పరీక్షా కేంద్రాలకు తరలించునపుడు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు ఏరోజుకారోజు జవాబు పత్రాలు, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ డిస్పాచ్ చేయుటకు పోస్ట్ ఆఫీస్‌ల్లో తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రూరల్ ప్రాంతాల నుండి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుటకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని రవాణా అధికారులను కలెక్టర్ బాలాజీ ఆదేశిం చారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేసి పరీక్షల నిర్వహణ మానిటరింగ్ చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ కొన్ని చోట్ల కాంపౌండ్ వాల్ తక్కువ ఎత్తు ఉన్న చోట్ల జంప్‌చేసి వచ్చే అవకాశం గల చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించా లన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలు పోలీస్ సిబ్బంది విజిట్ చేసి ఇలాంటి ప్రదేశాలు గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో డీ ఆర్‌ఓ కె. చంద్ర శేఖర రావు, ఆర్ఐఓ పి.బి. సాల్మన్ రాజు, జిల్లా పరీక్షల కమిటీ ప్రత్యేక అధికారి ప్రసాద్ శాస్త్రి, సభ్యులు ఎన్.వి. నరసింహారావు, పి. నాగరవి, జి. వెంకట రమణ, డీఈఓ పివిజె.రామారావు, డిపిటిఓ వాణిశ్రీ, డిఎం అండ్ హెచ్ఓ డా.ఎస్. శర్మిష్ట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

వేగం కంటే ప్రాణం మిన్న : డీఎస్పీ ధీరజ్

విశాలాంధ్ర - గుడివాడ : ప్రతి ఒక్కరు వేగం కంటే ప్రాణం మిన్న అనే సూక్తిని గుర్తు పెట్టుకోవాలని, దొంగ వాహనలు కొని మోసపోకుండ జాగ్రత్తపడలని, ప్రతి డ్రైవర్ కంటిచూపు విషయ ంలో అశ్రద్ధ లేకుండా ఉండాలని, మోటరు సైకిల్ ఉన్న ప్రతి వ్యక్తి తప్పని సరిగా ప్రాణరక్షణకు ఉపయోగ పడే హెల్మెట్ పెట్టుకు నేలా చూడాలని గుడివాడ డీఎస్పీ వై.ధీరజ్, రవాణ శాఖ అధికారి ఎన్.శ్రీనివాస్‌లు అన్నారు. బుధవారం స్థానిక బోములూరు సమీ పంలోని లారీ ట్రాన్స్‌పోర్ట్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్వర్యంలో 36వ జాతీయ రహదారి మసోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆర్‌టిఓ శ్రీనివాస్, సీఐలు సోమేశ్వరరావు, కె.శ్రీనివాస్, నాగప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ ప్రసా దేల, వెహిల్ ఇన్‌స్పెక్టర్ సంగీతరావులతో కలసి డియస్‌పి ధీరజ్ పాల్గొని ఆటోనగర్ నుండి బద్రత మసోత్సవాల ర్యాలీని లారీ స్టాండ్ వరకు నిర్వహించి, ఉయ్యూరు రోటరీక్లబ్‌చై కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గోళ్ళ శివా, గుత్త చంటి, వలూరిపల్లి రామకృష్ణ, బి.శ్రీనివాస్, పోలీసు, రవాణ శాఖల సిబ్బంది, లారీ డైవర్లు, ఓనర్స్ పాల్గొన్నారు.

'నల్లి' ధాటికి మిర్చి రైతు కుదేల్

విశాలాంధ్ర-ఏకొండూరు : గడిచిన ఐదేళ్లుగా మిర్చి రైతును ముప్ప తిప్పలు పెడితే వారికి సవాలుగా మారినా నల్లి ఈ సంవత్సరం కూడా మిర్చి తోటలను సర్వనాశనం చేయడంతో మిర్చి రైతులు కుదేలు అయ్యారు. ఎన్ని రకాల క్రిమి సంహారక మందులు పిచికారి చేసిన నివారణ కానీ నల్లి మిర్చి రైతుల పాలిట శాపంగా మారిందని చెప్పవచ్చు. ఎ కొండూరు మండలం లో సుమారు 3 వేల ఎకరాలలో మిర్చి పంట సాగులో ఉంది. గడిచిన ఐదు సంవత్సరా లుగా మిర్చి సాగు చేసి నష్టపోతున్న రైతులు ఈ సంవత్సరం కూడా కోలుకోలేని విధంగా నష్టపో యారని చెప్ప వచ్చు నల్లికి తోడు మిర్చి పైరుకు బొబ్బర తెగులు సోకటంతో తెగులు నల్లి నివారణ రైతులకు సవా లుగా మారింది ఎరువుల దుకాణాలు వద్ద ఎరువుల దుకా ణాల యజమానులు చెప్పిన మందులు వేలకు వేలు ఖర్చు చేసి పిచికారి చేసిన బొబ్బర తెగులు నల్లి నివారణ కాక పోవడం వల్ల కొందరు రైతులు ఇప్పటివరకు ఎకరానికి 70 నుండి 80 వేల వరకు పెట్టుబడులు పెట్టి పంటలను దున్ని వేయవలసిన పరిస్థితి ఏర్పడింది దీనిని బట్టి మిర్చి రైతులు ఎంతగా నష్టపోయారు అర్థం చేసుకోవచ్చు. గత సంవత్సరం క్వింట మిర్చి 19 నుండి 20వేల వరకు ధర పలకగా ఈ సంవత్సరం మాత్రం క్వింట మిర్చి ధర 12 నుండి 13 వేలకు మాత్రమే వ్యాపారులు

కొనుగోలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో నామమాత్రంగా ఎకరానికి ఐదునుండి మాత్రమే దిగుబడులు వస్తున్నాయని ఈ ధరలకు తాము పెట్టిన పెట్టుబడులలో మూడో వంతు కూడా తమ చేతికి రాదని ఈ సంవత్సరం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి సాగు చేసి నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు ప్రభుత్వ సహాయానికి ఎదురుచూస్తున్నారు.

సప్తగిరి గ్రామీణ బ్యాంక్

గొల్లపూడి బ్రాంచి, యన్‌టిఆర్ జిల్లా.

స్వాధీనతా ప్రకటన (for Immovable property)

[Appendix IV under the SARFAESI Act 2002 – Rule-8 (1)]

స్వగృహ లోన్ ప్రయారిటీ అకౌంట్ నెం - 50032296703 తేది: 04/03/2020

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) రూలు 8 మరియు 9వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మా గొల్లపూడి బ్రాంచి ఋణం యొక్క బకాయి **రూ.18,54,735/- (అక్షరాల పద్దెనిమిదిలక్షల యాభైనాలుగువేల ఏడువందల ముప్పైఐదు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి చెల్లించవలసిన వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీత మరియు తనఖాదారు 1. శ్రీమతి బొమ్మిశెట్టి నీరజ, భర్త: వెంకటసత్య నాగకిషోర్‌బాబు,** 54-14/2-5బి, ఫ్లాట్ నెం.202, శ్రీమధు నివాస్, భారతినగర్, విజయవాడ అర్బన్ (ఋణగ్రహీత), **2. శ్రీ బొమ్మిశెట్టి వెంకటసత్య నాగకిషోర్ బాబు, తండ్రి: జాలయ్య,** 54-14/2-5బి, ఫ్లాట్ నెం.202, శ్రీమధు నివాస్, భారతినగర్, విజయవాడ అర్బన్ (హామీదారు) వీరిని కోరుతూ **ది:06-09-2024** వ తేదీన డిమాండు నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత / తనఖాదారు / హామీదారు చెల్లించిన మొత్తము రూ. 0/-

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు విఫలమైనందున సదరు రూల్ 8 మరియు 9తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **జనవరి 28, 2025న** సింబాలిక్ స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు/ తనఖాదారుకు/ హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి సప్తగిరి గ్రామీణ బ్యాంక్, గొల్లపూడి బ్రాంచి యొక్క మొత్తం బకాయి **ది.27-01-2025** నాటికి **రూ.19,21,317/- (అక్షరాల పందొమ్మిదిలక్షల ఇరవైఒక్కవెయ్యి మూడువందల పదిహేడు రూపాయలు మాత్రమే)** మరియు **ది.27-01-2025** తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు/తనఖాదారుకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరములు

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ పేర్కొనబడినవి

జిల్లా	కృష్ణా జిల్లా, ఇప్పుడు ఎన్‌టిఆర్ జిల్లా
ఉప జిల్లా	
మండలం	విజయవాడ అర్బన్
గ్రామం	విజయవాడ, భవానీపురం
ఆస్తి స్వభావం	కృష్ణా జిల్లా, విజయవాడ, భవానిపురం, ఏపిహెచ్‌బి కాలనీ వద్ద గల డి.నెం.76-1-199/2 కలిగిన ఇంటి సైట్ + ఇల్లు (ఎమ్‌ఐజి బ్లాక్ నెం. 199)
సర్వే నం. & డి.నం.	ఆర్‌ఎస్ నం.52-2బి1, ఎల్‌పి నం.44/82, బ్లాక్ నం.199, అసెస్‌మెంట్ నం.82303, సమీప అసెస్‌మెంట్ నం. 1073035039
కొలతలు	విస్తీర్ణం: 51.22 చ.గజాల అవిభాజ్య వాటా & ఫ్లాట్ నం.2 (ప్లింత్ ఏరియా 534.33 చ.అ.)
హద్దులు: తూర్పు	MIG బ్లాక్ నెం.198 యొక్క ఆస్తి & ఫ్లాట్ నెం.5
దక్షిణం	MIG బ్లాక్ నెం.194 యొక్క ఆస్తి
పడమర	MIG బ్లాక్ నెం.199 యొక్క ఆస్తి & ఫ్లాట్ నెం.5
ఉత్తరం	నడక దారి
తనఖాదారు పేరు	**శ్రీమతి బొమ్మిశెట్టి నీరజ**

ప్రదేశం: గొల్లపూడి
తేది : 28-01-2025

అధీకృత అధికారి
సప్తగిరి గ్రామీణ బ్యాంక్

నీట్, జేఈఈల్లో ఉత్తమ ర్యాంక్‌ల కోసం ఆకాష్ 'ఎయిమ్'

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేశంలో ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో మెడిసిన్, ఇంజినీరింగ్ సీట్ల సాధన కోసం అత్యుత్తమ ర్యాంకుల సాధనే లక్ష్యంగా ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) సంస్థ ఎయిమ్ ఫర్ ఎక్స్‌లెన్స్ (ఏఐఎం) పేరుతో సరికొత్త ప్రోగ్రామ్‌కు రూపకల్పన చేసింది. విజయవాడలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆకాష్ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్‌వీఎస్ నరేష్ ఈ ప్రోగ్రామ్ వివరాలు వెల్లడిరచారు. స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఎయిమ్ ప్రోగ్రామ్ కోసం ప్రత్యేకంగా విద్యార్థులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక ఫీజులు వసూలు చేయబోమని తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఏకీకృత సిలబస్ ప్రకారం అత్యుత్తమ బోధనను, మెటీరియల్‌ను అందిస్తామని వివరించారు. దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్, ఐఐటీలు, ఎన్ఐటీల్లో ఎక్కువ మంది విద్యార్థులు సీట్లు సాధించేలా దిశా నిర్దేశం చేయడం, ఆ దిశగా అన్ని వనరులను సమకూర్చి పరీక్షకు సన్నద్ధం చేయడమే ఎయిమ్ అంతిమ లక్ష్యమని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఆకాష్ ఈ ప్రోగ్రామ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని, విజయవాడతోపాటు గుంటూరులోని తమ క్యాంపస్‌లలో ఈ సదుపాయం ఉంటుందని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. స్క్రీనింగ్ టెస్ట్‌తోపాటు మరిన్ని పూర్తి వివరాల కోసం విజయవాడ, గుంటూరులలో ఉన్న తమ క్యాంపస్‌లను సంప్రదించాలని సూచించారు. అనంతరం బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ మహేంద్ర, ఏరియా ఆపరేషన్ హెడ్ అర్జున్, అకడమిక్ హెడ్ మెడికల్, దినేష్, జితేంద్ర, అకడమిక్ హెడ్ ఇంజినీర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై గణేష్ కుమార్

విశాలాంధ్ర - బంటుమిల్లి : సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల మోజులోపడి కటకటాల పాలు కాకుండ ఉన్నత చదువులు అభ్యశించి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని బంటుమిల్లి మండల పోలీస్ అధికారి గణేష్ కుమార్ అన్నారు. స్థానిక వాగ్దేవి డిగ్రీ కళాశాల నందు బుధవారం ఎసై గణేష్ కుమార్ కళాశాల విద్యార్ధిని విద్యార్థులకు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, హెల్మెట్ వాడకంపై అవగహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఎసై సెల్ ఫోనులలో సైబర్ నేరగాళ్ల అరాచకాలు ఎక్కువై పోయాయన్నారు.మీకు రాంగ్ కాల్స్ చేసి మీ ఆన్‌లైన్లో జరిగే సీక్రెట్ పూర్తి సంచారాన్ని సైబర్ నేరగాళ్లు దొంగిలిస్తున్నారన్నారు. ఎవరైన సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటే వెంటనే 1930 నెంబరుకు కాల్ చేసి సమాచారాన్ని అందించాలన్నారు. ద్విచక్ర వాహనాలను నడిపే వారు హెల్మెట్‌ను ధరించి రోడ్డు ప్రమాదాలనుండి రక్షణ పొందాలన్నారు.

పెడన కలంకారీ క్లస్టర్ పనులు వేగవంతం చేయాలి - కలెక్టర్ డీకె. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ రెవెన్యూ, పరిశ్రమలు, చేనేత, పెడన మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించి పెడనలో కలంకారీ క్లస్టర్ ఏర్పాటు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ మాట్లా డుతూ ఎంఎస్ఎంఈ లో భాగంగా పెడనలో కలంకారి క్లస్టర్ ఏర్పాటుకు రెవెన్యూ, టూరిజం, చేనేత, జౌళి మున్సిపల్ ఆధీనంలో ఉండి గుర్తించిన స్థలాలు ఎంఎస్ఎంఈకి బదిలీకి చర్యలు తీసుకోవాలన్నారు. క్లస్టర్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలన్నారు. పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పెడనలో కలంకారీ క్లస్టర్ పనులు వేగంగా జరిగేలా చూడాలని, తద్వారా కార్మికుల ఉపాధికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో 15 వేల మంది పైగా కలంకారీ పరిశ్రమపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతున్నారన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రెసిడెంట్ బి. ప్రసాద్, కార్యదర్శి జంపాల శ్రీను సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, బందర్ ఆర్డీఓ కె.స్వాతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం.ఆర్. వెంకట్రావు, పెడన మున్సిపల్ కమిషనర్ ఎం. గోపాల్‌రావు, పెడన తహసీల్దార్ అనీల్, జిల్లా టూరిజం అధికారి రామ్‌లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వార్డు సచివాలయ జీ.ఓ నెం. 1 ఉపసంహరించుకోవాలి : ఎండీ జానీ

విశాలాంధ్ర-విజయవాడ: గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ జీవో.ఎం.యస్ నెం.1 ను రద్దు చేయాలని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌రాష్ట్ర అధ్యక్షులు ఎండీ జానీ పాషా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు కోరారు. బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వివరాలను వెల్లడిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోతో సచివాలయ ఉద్యోగులలో భయాం దోళన నెలకొందన్నారు. ముఖ్యంగా వివిధ మాతృ శాఖల ద్వారా రిక్రూట్ అయినవాళ్లు ఇప్పుడు మల్టీపర్పస్ స్టాఫ్ అంటే వారు ఏ డిపార్ట్మెంట్ క్రిందికి వస్తారు. వారిపై ఎవరు అజమా యిషి చేస్తారనే విషయంలో చాలా ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో సచివాలయ ఉద్యోగులపై వివిధ డిపార్ట్మెంట్ల ఉన్నతాధి కారులు అజమాయిషీ చేస్తూ చాలా ఇబ్బందులకు గురి చేస్తూన్నారని తెలిపారు. సచివాలయ వ్యవస్థలోని చాలా ముఖ్యమైన సమస్యలు అయినటువంటి జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ మార్పు, నేషనల్ ఇంక్రిమెంట్స్, సర్వీస్ రూల్స్, ప్రమోషన్ ఛానల్స్ వంటి ముఖ్యమైన విషయాలను పరిష్కరించకుండా ఇప్పుడు రేషనలైజేషన్ చేయటం సరికాదని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చర్చించిన మీదట మాత్రమే తుదుపరి నిర్ణయాలు తీసుకొని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

ట్రాఫిక్ పోలీసు సేఫ్టీ జాకెట్స్ విడుదల

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : ప్రపంచ కేన్సర్ డే (ఫిబ్రవరి4) సందర్భంగా మణిపాల్ హాస్పిటల్, విజయ వాడ వారు ట్రాఫిక్ పోలీసు శాఖ కోసం ప్రత్యేకంగా రూపొందించిన సేఫ్టీ జాకెట్స్‌ను ఈ రోజు సాయంత్రం నగర పోలీసు కమిషనరేట్ లో కమిష నర్ ఎస్. వి. రాజశేఖర్ బాబు, అడిషనల్ డి సీపీ-ట్రాఫిక్ జోన్ఎవిఎల్ ప్రసన్న కుమార్, మణిపాల్ హాస్పిటల్ క్లస్టర్ డైరెక్టర్ డా.కంటిపూడి సుధాకర్ విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఆంకాలజిస్ట్ డా.జి.కృష్ణారెడ్డిపాల్గొన్నారు. ప్రత్యేకతతో ఐక్యత అనే నినాదం తో నిర్వహించనున్న క్యాన్సర్ డే పోస్టర్‌ను కమిషనర్ మణిపాల్ హాస్పిటల్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. వినూత్న రీతిలో కేన్సర్‌డేని నిర్వహించనున్న సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్ర మంత్రులు దావోస్‌లో పారిశ్రామిక వేత్తల సదస్సు లో పాల్గొని దృష్టిని ఆకర్షించి రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులు తీసుకొచ్చారని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ కొల్లు రవీంద్ర అన్నారు.నగరంలోని రహదారులు, భవనాలు అతిథిగృహంలో పెనమలూరు, పెడన నియోజకవర్గాల శాసన సభ్యులు బోడే ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్ లతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేం దుకు సానుకూల మైన పరిస్థితులు కల్పించడంతో పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్రంవైపు పరుగులు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా దాదాపు ఆరు డిగ్రీల చలిని సైతం లెక్కచేయకుండా ముఖ్యమంత్రి రాష్ట్రం అభివృద్ధిలో ముందకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు రాష్ట్రానికి దాదాపు 6లక్షల 36 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. పునరుత్పాదక శక్తి స్టీల్, ఐటి తదితర రంగాల్లో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతుందని, ప్రపంచంలో ఐటి రంగంలో తెలుగువారిని నిలబెట్టి ప్రత్యేక గుర్తింపును తెచ్చిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురా వడంలో ఏపీ ముఖ్యమంత్రి తీవ్ర కృషి చేస్తున్నారని తెలంగాణా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించా రన్నారు. ప్రతిపక్ష నాయకుల విమర్శలు ఇందుకు తగవన్నారు. రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులు రావడంతో పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, తద్వారా యువతకు ఉద్యోగావ కాశాలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయ న్నారు. ఇటీవల దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నంలో రూ.1.85 వేల కోట్లు పెట్టుబడులతో ఎన్ డి పి సి ఎల్, నక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్క్, నెల్లూరు జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్, పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం చేసిన సంఘటనలను మంత్రి గుర్తు చేశారు. మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్

శాఖల మంత్రి నారా లోకేష్, ఆర్సెల్లార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి లక్షా 46 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చిన సందర్భాన్ని గుర్తు చేశారు. టిసిఎస్, బిపిసిఎల్, రిలయన్స్, గ్రీన్‌కో పీపుల్ టెక్ వంటి కంపెనీలతో అవగాహన ఒప్పందాలు పూర్తయ్యా యని, పనులను ప్రారంభించేందుకు వారు సిద్దమై నట్లు తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో అనుమతులు వెంటనే మంజూరు చేయడం, మౌలిక వసతులు కల్పించడం వంటి పనులను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేస్తోంద న్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఏరాష్ట్రంలో ఇవ్వనంతగా రూ. 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామని, ఇళ్ల నిర్మాణాల పథకాన్ని వేగవంతం చేసి పూర్తి చేయగలుగుతు ఉన్నామన్నారు. చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రాబోయే జూన్ నాటికి తల్లి వందనం పథకం కింద ప్రతి తల్లి ఖాతాకు 15 వేల రూపాయలు జమ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు కొనకళ్ల బుల్లయ్య, కుంచె నాని, పంతం గజేంద్ర, గ్రంథా లయ మాజీ చైర్మన్ గొర్రిపాటి గోపీచందు, మాజీ జడ్పీటీసీ లంకె నారాయణప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పాల్గొన్నారు.

ఏసీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

ఆల్ ట్రేడ్ యూనియన్ రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వమే ఏసీసీ కార్మికుల సమస్యను చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురం ఏసీసీ కార్మికుల ట్రేడ్ యూనియన్ కార్యాలయం వద్ద, ఏసీసీ కార్మిక పోరాట సాధన కన్వీనర్ కూరపాటి స్టీవెన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల కాశయ్య, సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఐఎన్‌టీయూసీ నాయకులు దర్శనపు శామ్యూల్, ఏఐఎఫ్‌టుయూ నాయకులు కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నారా లోకేష్ ఏసీసీ కార్మికుల సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం మంత్రి నారా లోకేష్ ఏసీసీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏసీసీ కార్మిక పోరాట సాధన కన్వీనర్ కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ కోర్టు తీర్పు ప్రకారం ఏసీసీ ఆస్తులను పాడుకున్నారో వాళ్లే ఏసీసీ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఫిబ్రవరి 16వ తేదీ ఆల్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులతో సభను ఏర్పాటు చేసి, పోరాటం ఉధృతం చేస్తామని స్టీవెన్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య పాల్గొన్నారు. దీక్షలలో సుబ్బారావు, సాంబయ్య, యెహోషువ, సాల్మన్ రాజు, కృష్ణ కూర్చున్నారు. ఈ దీక్షలకు సంఘీభావంగా కె.ఆదినారాయణ, బి.అంకయ్య, ఆశీర్వాదం, నాగేశ్వరరావు, సూర్య ప్రకాష్, పిచ్చయ్య, రమాదేవి, శారద, శారమ్మ, వేముల లక్ష్మి, ఇమాంబి, గురవయ్య, దుర్గభవాని, శివమ్మ, నవనీతం శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో తహసీల్దార్ జాహ్నవి

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల తహసీల్దార్ పి.జాహ్నవి కౌలు రైతు నుండి రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు అకస్మిక దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టు కున్నారు. బుధవారం సాయత్రం పక్కా ప్రణాళికతో కంచికచర్ల చేరుకున్న ఏసీబీ బృందం ఈ దాడులు నిర్వహించారు. విజయవాడ రేంజ్ ఏసీబీ ఇన్చార్జి డి ఎస్ పి ఎం. కిషోర్ కుమార్ తోపాటు ఇరువురు సీఐలు ఈ దాడులలో పాల్గొన్నారు. ఈ దాడులకు సంబంధించి ఏసీబీ డీఎస్పీ ఎం.కిషోర్ కుమార్ బుధవారం రాత్రి విలేకరులతో మాట్లాడుతూ కంచికచర్ల మండలం పరిటాల గ్రామానికి చెందిన కౌలు రైతు మాగంటి కోటేశ్వరరావు నుండి రూ.30 వేలు లంచం తీసుకుంటూ తహసీల్దార్ జాహ్నవిని వల పన్ని పట్టుకున్నారు. కోటేశ్వరావు తన భూమి యజమానికి సంబంధించిన పొలంకు 1 బి అడంగల్‌లో పేరు నమోదుచేసి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేసేందుకు గాను తహసీల్దార్ జాహ్నవి లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. అయితే ఈ విషయంపై అంత ఇచ్చుకోలేనని చెప్పడం తో చివరకు రూ.30 వేలకు బేరం కుదిరింది. ఈ నేపథ్యంలో కౌలు రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ డీఎస్పీ కిషోర్ కుమార్ ఈ విషయంపై నిఘాపెట్టి బాధిత రైతు కోటేశ్వరరావు తహసీల్దార్‌కు లంచమిస్తుండగా దాడులు నిర్వహించి, లంచమిస్తున్న సొమ్ము రూ.30 వేలతో సహా తహసీల్దార్ జాహ్నవిని, కంచికచర్ల వీఆర్ ఓ రామారావును అదుపులో తీసుకున్నారు. లంచం తీసుకుంటూ ఉండగా పట్టుబడిన వీఆర్వో, తహసీల్దారులను జ్యూడిషల్ రిమాండ్ నిమిత్తం హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పనులు నిమిత్తం వచ్చేవారి నుండి లంచం అడిగితే ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐ జీవీవి సత్యనారాయణ, సీఐ సురేష్ బాబులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం



విశాలాంధ్ర-గన్నవరం: జిల్లా ఉపాధి కల్పన ఉత్తమ అధికారిగా రెండో సారి అవార్డు పొందిన దేవరపల్లి విక్టర్ బాబు, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులుగా ఉత్తమ అవార్డు పొందిన ఎలీషా దేవ సహాయంలను ఎంఎఎఫ్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. విభిన్న రంగాల్లో వారిద్దరూ చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి జిల్లాస్థాయిలో అవార్డులు ఇవ్వడం శుభ పరిణామం అని ఎం.ఇ. ఎఫ్ గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు దేవరపల్లి ఏసుబాబు అన్నారు. ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మందా వేణు బాబు, తిరివీధి కృష్ణ బాబు, పాల్గొన్నారు.

ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావుకు సన్మానం

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు గుంజి కాళింగరాజు ఆధ్వర్యంలో బుధవారం సీనియర్ న్యాయ వాది ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు ఏజీపీ గా నియమతులైన సందర్భంగా పట్టణా నికి చెందిన వడ్డెర సంఘం నాయకులు ఆయన కార్యాలయం నందు కలిసి దుశ్శాలవ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఏజీపీగా నియమితులైన ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంజి శ్రీని వాసరావు, బత్తుల వెంకటస్వామి, బత్తుల బాలరాజు, ఈర్ల ఆంజనేయులు, ఈర్ల ఏడుకొండలు, తమ్మిశెట్టి బాల వెంకటస్వామి, సత్యరాజు, ధర్మవరపు సత్తయ్య, దేరంగుల రాజు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్‌కు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలి

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో 2024, డిశంబర్ 29, 30 తేదీల్లో రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లె టిక్స్ మీట్ జరిగాయని, ఇందులో అర్హత సాధించిన వారు జనవరి 31వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు కేరళాలోని తిరుసూరులో జరిగే నేషనల్ మీట్‌కు 105 మంది మాస్టర్స్ పాల్గొంటారని ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్.లాల్ వజీర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం స్టేడియంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నేసనల్ మీట్‌కు మహిళలు 29 మంది, పురుషులు 76 మంది పాల్గొనబోతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా మాస్టర్స్ అథ్లెటిక్స్‌ను గుర్తించి ఆర్థిక సాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో అసోసియేషన్ ఆర్గనైజర్ సెక్రటరీ షేక్ నజీర్, మాలకొండయ్య, లక్ష్మి, కిషోరి, జయమ్మ, ఉదయ్ హాస్పిటల్ రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'బ్రెయిలీ' జయంతి వేడుకలు
ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక గుంటూరు క్లబ్‌లో నేడు ఉదయం 9 గంటలకు 216వ బ్రెయిలీ జయంతి వేడుకలు జాతీయ అంధుల సమైక్య అమరావతి శాఖ ఆధ్వర్యంలో జరుగుతాయని ఎన్ఎఫ్‌బిఐ అమరావతి కార్యదర్శి పి.లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి రేణుక, గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాసరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఏపీ బార్ కౌన్సిల్ క్రమ శిక్షణ సంఘం ఛైర్మన్ వి.బ్రహ్మారెడ్డి, కన్నా స్కూల్ కరస్పాండెంట్ కన్న మాష్టార్, మానవ హక్కుల కమిషన్ సభ్యులు హనుమంతరావు, గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, షిరిడి సాయి దీన జనసేవ సమితి ఛైర్మన్ పూర్ణచంద్ర రావు, ఎన్ఎఫ్‌బిఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నాగార్జున, ప్రధాన కార్యదర్శి ఎం. రామ సుబ్బయ్య, జాతీయ సెక్రటరీ కె.నాగేశ్వరయ్య, ఏపీ జనరల్ సెక్రటరీ విజయ రామారావు పాల్గొంటారన్నారు.

మట్టిఖర్చుల జీఓ జారీపై హర్షం

విశాలాంధ్ర - పెదకూరపాడు : విధులు నిర్వర్తిస్తూ మరణించిన అంగన్‌వాడీల దహన సంస్కారాలు(మట్టిఖర్చులు) నిమిత్తం రూ.15 వేలు ప్రక టిస్తూ జీఓ జారీ చేసిన కూటమి ప్రభుత్వానికి తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అంగన్‌వాడీలకు ఇచ్చిన మొట్టమొదటి జీఓ ఇది అని అన్నారు. దీనివల్ల పేద కుటుంబాలైన అంగన్‌వాడీలకు కొంతమేర ఊరట లభిస్తుం దన్నారు. గతంలో కార్యకర్త చనిపోతే తోటి కార్యకర్తలు తలా కొంత వేసుకుని ఆమెని మట్టి చేసిన పరిస్థితి ఉందని చెప్పారు. ఈ జీఓతో పాటు చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి అంగన్‌వాడీ ఉద్యోగం ఇప్పించాలని కోరారు. అంగన్‌వా డీలకు సంక్షేమ పథకాలు వర్తించే జీఓ కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ కమిటీ ప్రధాన కార్యదర్శి కొల్లి లక్ష్మీనరసింహ, పీహెచ్ సామ్రాజ్యం, గోగులపాటి కుమారి, సూరమ్మ, శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు తిరస్కరించినా జగన్ బుద్ధి మారడం లేదు

అప్పులు, పెండింగ్ బకాయిలతో జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు: జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర - వినుకొండ : అరాచకాలు, దుర్మార్గాలు, అవినీతి, దోపిడీ పాలన సాగించిన వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించినా జగన్ బుద్ధి మారడం లేదని ప్రభుత్వ చీఫ్ విప్ , వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు నిప్పులు చెరిగారు. 2014-19 మధ్య చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి, ఆదాయం, ఉద్యోగాల కల్పనలో నెంబర్-1 గా నిలిపితే, జగన్ ఐదేళ్లలో పదిన్నర లక్షల కోట్లు అప్పులు, అవినీతితో అధోగతి పాలుచేశారని మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత జగన్ పెట్టి పోయిన రూ.22వేల కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించామని, అయినా ఇంకా తమపై బురదజల్లాలని చూడడం దుర్మార్గమని చురకలు వేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జీవి మాట్లాడుతూ. జగన్ చేసిన అప్పులు, పెట్టిన పెండింగ్ బకాయిల గురించి వివరించారు. సీఎంగా చంద్రబాబు ఉన్నారు కాబట్టి జగన్ చేసిన ఆర్థిక విధ్వంసాన్ని తట్టుకుని తిరిగి సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. జగన్‌కు నిజంగా సిగ్గుశరం ఉంటే.. డిగ్రీ విద్యార్థులకు రూ. 2,832 కోట్లు, చిక్కీలు, కోడిగుడ్లకు రూ.256కోట్లు, వసతి దీవెనకు రూ. 989 కోట్లు, ఆరోగ్య శ్రీకి రూ.1800 కోట్లు, ధాన్యానికి రూ. 1600 కోట్లు, ఉద్యోగులకు రూ.20వేల కోట్లు, సాగునీటి కాంట్రాక్టర్లకు రూ. 19వేల కోట్లు, గృహనిర్మాణానికి రూ. 7,800 కోట్లు, ఉపాధి హామీకి రూ. 2, 100 కోట్లు ఎందుకు బకాయి పెట్టారని నిలదీశారు. విశాఖ రుషికొండ ప్యాలెస్ కోసం రూ.వందల కోట్లు ఖర్చు పెట్టారని, సొంత పత్రిక, టీవీకి యాడ్లకు, వైకాపా కార్యకర్తలు, సోషల్ మీడియా టీమ్, సాక్షి ఉద్యోగులకు రూ.వేల కోట్లు ఖర్చు పెట్టి దోచుకున్నారని, కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వలేక పోయారన్నారు. తెచ్చిన లక్షల కోట్ల అప్పుల్లోనూ కేవలం కాగి తాల పై ఖర్చులు చూపించి దారి మళ్లించు దోచుకు న్నారని ,అందుకే జగన్‌రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎంతో తాపత్రయ పడుతున్నారని తెలిపారు. దావోస్ యాత్ర చూసిన తర్వాత ప్రతిఒక్కరికీ అర్థమవుతుందని, ఆయన చెప్పిన వాస్తవాలను తెలుగురాష్ట్రాల ప్రజలంతా గమనిస్తున్నారని జీవి అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, టిడిపి పట్టణ అధ్యక్షులు పి. అయూబ్ ఖాన్, మీసాల మురళి యాదవ్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపించాలి

– కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కూటమిలో ఉన్న బీజేపీ, టీడీపీ జనసేన నేతలు ఏకతాటిపైకి వచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిపించాలని కేంద్ర సహాయ మంత్రి వర్యులు డా.పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన ఎన్డీయే కూటమి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరు జిల్లా ప్రజలకు ఏది కావలన్నామంత్రిగా నేను అందరికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. నాటి ఎన్నికల్లో ఆలపాటి కూటమి అభ్యర్థికి పూర్తి సహకారం అందించి 50వేల మెజారిటీతో తెనాలి సీటును గెలిపించిన సంగతి గుర్తు చేశారు. జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింప

దానికి ఏవిధంగా అయితే కూటమి నాయకులు కృషి చేసారో... అదే విధంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పనిచేసి మన కూటమి అభ్యర్థిని గెలిపించుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోని అన్ని విభాగాల వారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగస్వాములవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇస్రో వందో ప్రయోగం విజయం చారిత్రా త్మకం : భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ చేప ట్టిన వందో ప్రయోగం సంపూర్ణంగా విజయవం తమవ్వటం ప్రతీ భారతీయుడికి గర్వకారణమని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఉదయం శ్రీహరికోటలోని షార్ నుంచి ప్రయోగించిన జీయస్ఎల్‌వీ-ఎఫ్ 15 రాకెట్ విజయవం తం అవ్వటంతో జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి నేతృత్వంలో ఆయన స్వీట్లు పంపిణీ చేశారు.

టీడీపీలో చేరిన వైసీపీ కార్పొరేటర్

స్థానిక 57వ డివిజన్ కు చెందిన మహిళా కార్పొరేటర్ పఠాన్ రిహానా కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ పార్టీ కార్యాలయంలో బుధవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా కప్పి పెమ్మసాని టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నశీర్ అహ్మద్, టీడీపీ నాయకులు భరత్ రెడ్డి పాల్గొన్నారు.

వాటర్ ఇండియా వాటర్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర - తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి బైపాస్ రోడ్‌లో ఉన్న సీకే కన్వెన్షన్‌లో బుధవారం వాటర్ ఇండియా వాటర్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీనిని ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి ప్రాంతంలో నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. భారతీయ నీటి పరిశ్రమ ప్రత్యేకమైన వాణిజ్య ప్రదర్శనలో ఇది ఒకటి అన్నారు. మూడు రోజులపాటు వాటర్ ఇండియా వాటర్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. విజయవాడలో ప్రత్యేకంగా ఇది 38వ ఎడిషన్ అని అన్నారు. వాటర్ ఎక్స్‌పో ఎల్లప్పుడూ అత్యంత ఆశాజనక వేదిక అని పేర్కొన్నారు. వాటర్ ఎక్స్‌పో మీ లక్ష్యాన్ని ప్రేక్షకులను చేరుకోవడానికి సహాయ పడుతుందని అన్నారు. సంబంధిత పరిశ్రమలు తమ ఉత్పత్తులను ప్రదర్శించడానికి ఈ వేదిక ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వాటర్ ఎక్స్‌పో అనేది అవకాశాలను పొందటానికి ఒక వేదిక అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నలవాల్, వేణు, సమరాజు, మైకల్, సాగర్ కురు, సుకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఇగ్నో బీ.ఈ.డీ, బి.ఎస్.సి నర్సింగ్ కోర్సుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్) : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) నిర్వహించే బి.ఈ.డీ, బి.ఎస్.సి నర్సింగ్ కోర్సులకు 2025 సంవత్సరానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ డి.ఆర్.శర్మ బుధవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా మార్చి 16వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు చెప్పారు. విజయ వాడ ప్రాంతీయ కేంద్రం పరిధిలో విజయవాడ, తిరుపతిలో ఈ పరీక్ష నిర్వహించ నున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్ర వరి 21వ తేదీ ఆఖరు తేదీ గా యూనివర్సిటీ నిర్ణయించిందని, అలాగే అర్హతగల అభ్యర్థులు ఇగ్నో వెబ్ సైట్ ను సందర్శించి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. వివరాలకు కొత్తపేట హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని లేదా దగ్గరలోని ఇగ్నో అధ్యయన కేంద్రాన్ని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలన్నారు.

సురక్షపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - జి కొండూరు : జిల్లాలోని జి కొండూరు గ్రామ పంచా యతీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సురక్ష పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సురక్షను విజయవంతం అవటానికి పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఎస్సై కే సతీష్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాజు బట్టపర్తి పాల్గొన్నారు.

బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ పర్యటన

విశాలాంధ్ర- గుంటూరు: బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఇప్పటి వరకు తమ అత్యంత గొప్ప ఎడిషన్‌ను విడుదల చేసింది. ఫ్యాషన్ కేవలం ప్రారంభం మాత్రమే అయిన 'ద వన్ అండ్ వోన్లీ' ప్రపంచాన్ని సృష్టిస్తుంది. ఈ టూర్ 2025 ఎడిషన్ అసాధారణమైనదిగా మారిన ఆధునికమైన అవతారాన్ని విడుదల చేస్తుంది. అంతర్జాతీయ ఫ్యాషన్, మ్యూజిక్, స్వచ్ఛమైన ఆశ్చర్యాన్ని ప్రేరేపించే వినోదంలో గొప్ప ప్రదర్శనలు తెస్తోంది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో మరోసారి చేతులు కలిపిన ఫ్యాషన్ టూర్ తమ అందమైన, ప్రలోభపరిచే సారాంశాన్ని అత్యంత ప్రసిద్ధి చెందిన స్టైల్ దిగ్గజాలతో కలిసి సంబరం చేస్తోంది.

దిఖోగే తొ బికోగే ప్రచారాన్ని ప్రారంభించిన అమెజాన్ ఇండియా

విశాలాంధ్ర- గుంటూరు: డిజిటల్ మార్కెట్‌ప్లేస్‌లలో అమ్మకాల కోసం చిన్న వ్యాపారాలకు అవగాహన కల్పించేందుకు అమెజాన్ ఇండియా ఒక కొత్త బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారంలో మూడు సృజనాత్మక, హాస్యభరితమైన వాణిజ్య ప్రకటనలు ఉన్నాయి. దిఖోగే తొ బికోగే పేరుతో రూపుదిద్దుకున్న ఈ ప్రచార కార్యక్రమం విక్రేతలు తమ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి, విక్రయించడానికి అసాధారణ మార్గాలను తీసుకునే విభిన్న దృశ్యాన్ని చూపుతుంది. వీటిలో విస్తృత కస్టమర్ బేస్, భారతదేశంలోని 100 శాతం సర్వీస్ చేయగల పిన్ కోడ్‌లకు చేరుకోగల అవకాశం, 18కి పైగా గ్లోబల్ మార్కెట్‌ప్లేస్‌లకు అవకాశాలు ఉంటాయి. ఆన్‌లైన్ అమ్మకాలను అందుబాటులోకి తీసుకురావడం, ప్రభావవంతంగా చేయడం ద్వారా అన్ని పరిమాణాల వ్యాపారాలను శక్తివంతం చేయడంలో అమెజాన్ నిబద్ధతను ఈ ప్రచారం నొక్కి చెబుతుంది.

గోద్రెజ్ ఆగ్రోవెట్ నుంచి ఆర్గో రిడ్ ఫిష్ లైస్ నియంత్రకం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆర్గో రిడ్ పేరిట ఫిష్ లైస్ నియంత్రకాన్ని విడుదల చేసినట్లు గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ వెల్లడించింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ సహకారంతో అభివృద్ధి చేయబడిన ఈ ఉత్పత్తి, చేపలపై పరాన్నజీవి చేరటం (ఆర్గులస్ స్పాట్) కారణంగా ఏర్పడే గాయాలను నయం చేయడంలో సహాయపడుతుంది. తద్వారా, చేపల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఆక్వా రైతులు తమ చేపల ఆరోగ్యాన్ని బాగా చూసుకోవడానికి ఈ ఉత్పత్తి సహాయపడుతుంది. ఈ ఆవిష్కరణ గురించి గోద్రెజ్ ఆగ్రోవెట్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ సింగ్ యాదవ్ మాట్లాడుతూ, నీలి విప్లవానికి దోహదపడాలనే తపనలో, పరిశ్రమ యొక్క అతిపెద్ద సవాళ్లలో ఒకదాన్ని ఎదుర్కోవడానికి నమ్మకమైన, ఉపయోగించడానికి సులభమైన, ప్రభావవంతమైన సాధనంగా ఆర్గో రిడ్ ఉపయోగపడుతుందన్నారు. చేపల పెంపకందారులను శక్తివంతం చేయడానికి ఈ ఉత్పత్తి తోడ్పడుతుందని పేర్కొన్నారు.

ఎంబైబ్ ఏఐ పవర్డ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ను ఇంటిగ్రేట్ చేసిన సామ్‌సంగ్

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, ఏఐ ఆధారిత వ్యక్తిగతీకరించిన అభ్యాస ఫలితాల వేదిక అయిన ఎంబైబ్ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీనిని టీవీ కోసం రూపొందించిన విద్యా యాప్ అయిన సామ్‌సంగ్ ఎడ్యుకేషన్ హబ్‌యాప్‌లో అనుసంధానించింది. ఈ భాగస్వామ్యం టీవీలు విద్యార్థులకు వ్యక్తిగతీకరించిన అభ్యాస అనుభవాలను అందించే ప్రభావవంతమైన విద్యా సాధనాలుగా మారడానికి సహాయపడుతుంది. ఈ భాగస్వామ్యం ద్వారా సామ్ సంగ్ ఎడ్యుకేషన్ హబ్ యాప్‌లో భాగంగా సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ, కేం బ్రిడ్జ్, అన్ని రాష్ట్ర బోర్డులు, ఐఐటీ జేఈఈ, నీట్ వంటి ప్రధాన ప్రవేశ పరీక్ష లతో సహ అన్ని ప్రధాన పాఠ్యాంశాలకు మద్దతు ఇస్తూ విస్తృతమైన విద్యా కవ రేజీని ఎంబైబ్ అందిస్తుంది. అత్యంత సంక్లిష్టమైన అంశాలను కూడా సులభం గా అర్థం చేసుకోవడానికి, నేర్చుకోవడానికి మరింత ఆకర్షణీయంగా ఉండేలా రూపొందించబడిన ప్రసిద్ధ లీనమయ్యే త్రీడీ వివరణాత్మక వీడియోల భారీ కలెక్షన్ నుండి విద్యార్థులు ప్రయోజనం పొందుతారు.

ఊలు దస్తుల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మహిళా మనోవికాస్ సంస్థ సెప్టెంబర్ 2024లో విశాఖపట్నంలో ఊలుతో చేసిన స్వెటర్లు చేసి గిన్నీస్ బుక్ రికార్డ్ సాధించారు. దానిలో భాగంగానే ఆ స్వెటర్స్‌తో చిన్న చిన్న బ్లాంకెట్స్‌ని అల్లి, విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో శిశువులకు అందజేశామని బృంద సభ్యురాలు కానూరి కుసుమ కుమారి తెలిపారు. కొంతమంది గ్రూప్ సభ్యులు స్వర్ణ, సుమ , కానూరి కుసుమ కుమారి, పుష్పవల్లి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

2న బీఎన్ఐ నెట్‌వర్కింగ్ కాన్‌క్లేవ్ 3.0

- వ్యాపార విస్తరణతో పాటు, నూతన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అద్భుత అవకాశం
- ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న లెజెండరీ క్రికెటర్ జాంటీ రోడ్స్ కీనోట్ స్పీచ్
- సదస్సులో పాల్గొననున్న 1500 మందికి పైగా వ్యాపారవేత్తలు

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : వ్యాపారులందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి, పరస్పర వాణిజ్య ప్రయోజనాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్‌క్లేవ్ 3.0 నిర్వహిస్తున్నట్లు బీఎన్ఐ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్ తెలిపారు. నగరంలో ఓ హోటల్లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. లబ్బీపేట జీఆర్టీ గ్రాండ్ హోటల్లో ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం నాడు కాన్క్లేవ్ జరుగుతుందని వెల్లడించారు. వ్యాపార విస్తరణతో పాటు, నూతన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ సదస్సు అద్భుత అవకాశమని పేర్కొన్నారు. లెజెండరీ క్రికెటర్ జాంటీ రోడ్స్ కీనోట్ స్పీచ్ ఈ సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అన్నారు. గ్లోబల్ స్థాయిలో అవకాశాలను సృష్టించుకునేలా వ్యాపారవేత్తల్లో స్ఫూర్తి నింపేలా జాంటీ రోడ్స్ ప్రసంగం ఉంటుందని, అద్వితీయమైన ఫీల్డింగ్ నైపుణ్యంతో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించుకున్న జాంటీ రోడ్స్ బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0లో పాల్గొననుండటం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ సదస్సులో 1500 మందికి పైగా ప్రముఖ వ్యాపారవేత్తలు హాజరవుతారని ప్రకటించారు. సదస్సులో భాగంగా వాణిజ్య సంస్థల అధినేతలతో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుం దని, 8 గంటల పాటు జరిగే నెట్వర్కింగ్ కాన్క్లేవ్ నూతన వాణిజ్య అవకాశాల సృష్టికి, వ్యాపార వృద్ధికి అద్భుత వేదికగా నిలుస్తుందని చెప్పారు. సదస్సు అనంతరం కూడా, వ్యాపారవేత్తల మధ్య సంబంధాలు కొనసాగేలా అత్యాధునిక సాంకేతిక వ్యవస్థతో అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. పరస్పర వాణిజ్య అవకాశాల అభివృద్ధికి బీఎన్ఐ వారధిగా కృషి చేస్తుందని జై దేశాయ్, విశాల్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని వ్యాపారవేత్తలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0 బ్రోచర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0 చైర్మన్ మేఘన ఆచంట, మెంటార్ నందూరి త్రినాథ్, కన్వీనర్ పి. యువ కిషోర్, ట్రెజరర్ మద్దినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

భాష విన్యాస విహారి వేటూరి

విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ : సంస్కృతాంధ్ర పదాలతో విన్యాసాన్ని కనబరుస్తూ విహరించే భాషావేత్త వేటూరి అని గోళ్ళ నారాయణరావు అన్నారు. సుప్రసిద్ధ సినీ గేయ రచయిత వేటూరి సుందర రామమూర్తి 89వ జయంతి సందర్భంగా బుధవారం ఉదయం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలోని వేటూరి కాంస్య విగ్రహానికి పూలదండలు వేసి అంజలి ఘటించారు. గీతాంజలి మ్యూజికల్స్, జీవిస్ మెలోడీస్, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో అభిమానులు ప్రజల హృదయాలకు హత్తుకునే ఎన్నో పాటలు రాసిన వేటూరి చిరస్మరణీయుడన్నారు. కార్యక్రమంలో జి శ్రీనివాస్, కారుమంచి రాజు, బోడి ఆంజనేయరాజు, చింతకాయల చిట్టిబాబు, దండు చంద్రశేఖర్, డేవిడ్ రాజు, జయప్రభు, రామతీర్థ, చలపతిరావు, శ్యాంప్రసాద్, రాజ్ కిషోర్, ప్రభల శ్రీనివాస్, జయంతి చక్రవర్తి తదితరులు పాల్గొని వేటూరికి నివాళులర్పించారు.

ఎంబైబ్ ఏఐ పవర్డ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ను ఇంటిగ్రేట్ చేసిన సామ్‌సంగ్

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): భారతదేశ అతిపెద్ద వినియోగ దారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, ఏఐ ఆధారిత వ్యక్తిగతీకరించిన అభ్యాస ఫలితాల వేదిక అయిన ఎంబైబ్ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీనిని టీవీ కోసం రూపొందించిన విద్యా యాప్ అయిన సామ్‌సంగ్ ఎడ్యుకేషన్ హబ్‌యాప్‌లో అనుసంధానించింది. ఈ భాగస్వామ్యం టీవీలు విద్యార్థులకు వ్యక్తిగతీకరించిన అభ్యాస అనుభవాలను అందించే ప్రభావవంతమైన విద్యా సాధనాలుగా మారడానికి సహాయపడుతుంది. ఈ భాగస్వామ్యం ద్వారా సామ్ సంగ్ ఎడ్యుకేషన్ హబ్ యాప్‌లో భాగంగా సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ, కేం బ్రిడ్జ్, అన్ని రాష్ట్ర బోర్డులు, ఐఐటీ జేఈఈ, నీట్ వంటి ప్రధాన ప్రవేశ పరీక్ష లతో సహ అన్ని ప్రధాన పాఠ్యాంశాలకు మద్దతు ఇస్తూ విస్తృతమైన విద్యా కవ రేజీని ఎంబైబ్ అందిస్తుంది. అత్యంత సంక్లిష్టమైన అంశాలను కూడా సులభం గా అర్థం చేసుకోవడానికి, నేర్చుకోవడానికి మరింత ఆకర్షణీయంగా ఉండేలా రూపొందించబడిన ప్రసిద్ధ లీనమయ్యే త్రీడీ వివరణాత్మక వీడియోల భారీ కలెక్షన్ నుండి విద్యార్థులు ప్రయోజనం పొందుతారు.

జీవిత ప్రతిబింబం నాటకం

విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ : తపస్వి కల్చరల్ ఆర్ట్స్, ఆంధ్ర నాటక కళా సమితి, కొడాలి బ్రదర్స్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు హనుమంతరాయ గ్రంథాలయం కళా వేదికపై జరుగుతున్న డాక్టర్ ఎన్ టి రామారావు కళాపరిషత్ 8వ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవములు బుధవారంతో ముగిశాయి. జానపద నృత్య కళాకారులు కొమారిపాటి ఏసు వెంకట ప్రసాద్‌కు ఘన సత్కారం జరిగింది. వేదికపై తపస్వి కల్చరల్ ఆర్ట్స్ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్త, కార్యదర్శి సూర్యదేవర జగన్నాధరావు, సభాధ్యక్షులుగా నన్నపనేని నాగేశ్వరరావు, ముఖ్యఅతిథిగా గుమ్మడి గోపాలకృష్ణ, గౌరవ, ఆత్మీయ అతిథులుగా రాకేష్, డాక్టర్ బి జయప్రకాష్, విన్నకోట గంగాశివకుమార్, జవ్వాజి నారాయణ ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ సమాజంలోని అన్ని తరగతుల మానవ జీవన విధానానికి దర్పణం నాటకం అని, సమకాలీన కథ వస్తువులతో సామాజిక స్పృహని కలిగించే నాటకాలు స్ఫూర్తిదాయకాలని, నిద్రాణమై ఉన్న జాతిని మేలుకొలిపేదే నాటకమని అన్నారు. సింగారమణి అజయ్ కుమార్ శిష్య బృందం కూచి పూడి నాట్యం అంశాలను రమణీయంగా ప్రదర్శించారు.

ఆలోచింపజేసిన నాటిక ప్రదర్శనలు....

అదే వేదికపై ప్రథమ ప్రదర్శనగా అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి సమర్పణలో స్నిగ్ధ నాటికీకరణ చేయగా ఎన్ రవీంద్రరెడ్డి దర్శకత్వం వహించిన ఇది అతని సంతకం నాటిక ప్రదర్శితమైంది. నటీనటులుగా రవీంద్ర రెడ్డి, విసిహెచ్ కె ప్రసాద్, సూర్య, శ్రీలేఖ, కుసుమసాయి లు వ్యక్తి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జీవించాలని, మనిషికి ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉంటుందని, మధ్యలో ఎన్నో సమస్యలు అడ్డంకులు ఎదురవుతాయని వాటితో రాజీ పడితే వ్యక్తిత్వం చచ్చిపోతుందని, వేసే ప్రతి అడుగు జాగరూకతతో వేయాలని జీవిత చరమాంకంలో ప్రశాంతతకు కొదవ లేకుండా జీవించాలనే ఇతివృత్తంతో నటించారు.

ద్వితీయ ప్రదర్శనగా గంగోత్రి పెద్దకాకాని

సమర్పణలో డాక్టర్ చింతక్రింది శ్రీనివాసరావు రచించగా నాయుడు గోపి దర్శకత్వం వహించిన పేగు రాసిన శాసనం నాటిక ప్రదర్శనమైంది. నటీనటులుగా నాయుడు గోపి, జ్యోతిరాణి, గుమ్మడి నాగేశ్వరరావు లు పేగు పేరు చెప్పి పబ్బం గడుపుకునే కన్న బిడ్డల కళ్ళు తెరిపించాలని ఎండమావుల వంటి సొంత బిడ్డల వలన ప్రయోజనం ఏమీ ఉండదని, కన్న పేగు కాలిన వాసన రాకూడదని ఆదరాభిమానాల పరిమళం వెదజల్లాలని, మన ప్రక్కనే ఉంటూ మన సంక్షేమం కోసం పాటుపడే వాళ్ళనే పట్టించుకోవాలని, వాళ్ళు మన కడుపున పుట్టకపోయినా మనసుకు పుట్టిన వారసులుగా గుర్తించాల్సిందేనని ఇతివృత్తంతో నటించారు. పర్యవేక్షణ మల్లేశ్వర పట్నాయక్, బాయన శ్రీనివాసరావు, బొర్రా నరేన్, చివుకుల హరగోపాల్ తదితరులు చేశారు.